18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 09 అక్టోబర్ 2024 | పేజీలు 14

### మహాలక్ష్మి అలంకరణలో

# ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు

### గజలక్ష్మి రూపంలో ఉద్భవలక్ష్మీ అమ్మవారు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణములో వెలసిన చేనేతల ఆరాధ్య దైవం ఉరగాద్రి చౌడేశ్వరి దేవి ఆరో రోజు మంగళవారం మహాలక్ష్మి అలంకరణలో భక్తుల కు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ ఫౌండర్ అండ్ ట్రస్టీ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ఉదయాన్నే అమ్మ వారికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి మహాలక్ష్మి రూపంలో కొలువుదీర్చారు. అనంతరం అమ్మ వారి మూలమూర్తికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయము నుంచి రాత్రి వరకు భక్తులకు అమ్మవారి దివ్య దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

మిగతా 02

### రాచానపల్లిలో

# కబ్జాల మోత

## మాయల్ మధు..!

మాయల్ మధు.. రియల్ దందాలో సచ్ఛీలతకు నిలువెత్తు నిదర్శనంగా తనకు తాను స్వాతిముత్యం కమలహాసన్ రేంజ్‌లో ఎలివేషన్ ఇచ్చుకున్న ఈయన చరిత్రను ఓసారి పరిశీలిస్తే ఆక్రమణల చిట్టా చాంతాడుకు మించిపోతుంది. ఔను.. ఇదేదో అభూత కల్పనగా చెబుతున్న మాటలు కాదు. అతిశయం గొలిపే కథనం అంతకంటే కాదు. పక్కా ఆధారాలతో.. బాధితుల ఆవేదనకు అక్షర రూపం. మాయల్ ఫకీర్‌ని మించిన భూ మరాటి మధు అంటూ బాధితులు ఒక్కొక్కరుగా తమ వెతలను వెళ్లబోసుకుంటున్నారు. అందులో మచ్చుకు ఓ తునక పాఠకుల ముందుకు.

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :

- తెర వెనుక ఓ సీఐ దందాకోర్...
- పోలీస్ స్పందనలో ఫిర్యాదు.. అప్పటి ఎస్పీ ఆదేశాలతో రూరల్ పోలీస్ స్టేషన్లో మధుపై సెక్షన్ నమోదు...
- న్యాయం చేయాలంటూ వేడుకుంటున్న బాధితులు...
- కోర్టుల్లో మధుపై పలు కేసులు..
- అయినా.. సచ్ఛీలతకు కేరాఫ్‌గా ప్రెస్ మీట్‌లో స్వాతిముత్యం కమలహాసన్ ఎలివేషన్..
- ఒక్కొక్కటిగా మధుమాయల్ వెలుగులోకి..
- కాంపౌండ్ ఆవరణం నిండా బాధితుల ప్లాట్లే..



మధు కబ్జా చేసి కట్టిన ఫామ్ హౌస్ కాంపౌండ్ వాల్

04 పేజీలో



### మనం చదివిన పాఠశాలలు,

# కళాశాలలకు చేయూత నిద్దాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం మేజర్ న్యూస్:



మనం చదివిన పాఠశాలలు, కళాశాలలకు చేయూతనిద్దామని, ఇందుకు తమ వంతు కృషి చేసి భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ, సంబంధిత శాఖలతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వ పాఠశాల కళాశాల యందు చదివి మంచి స్థాయిలో ఉన్న పూర్వం చదివిన విద్యార్థులతో ఒక వాట్సాప్ గ్రూపును తయారు చేసి వారు చదివిన

మిగతా 2లో




## ఎలాంటి రిజిస్ట్రేషన్, అనుమతులు లేకుండా వైద్య సేవలు

### గుత్తిలో ఆర్.ఎం.పి వైద్యుడి నిర్వాకం

### ప్రథమ చికిత్స కాదు ఏకంగా శస్త్ర చికిత్సలే!!

# నకిలీ లీలలు

గుత్తి, మేజర్ న్యూస్:

జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండల కేంద్రంలో ఉన్న తురకపల్లి రోడ్డులో ఓ ఆర్ఎంపి తన నివాసాన్ని అత్యాధునికమైన క్లినిక్ గా మార్చేశాడు. ఎలాంటి అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకపోయినా వాటికి సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలను అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఇదేమి చోద్యం అని ప్రతి ఒక్కరూ తమ నోటిపై వేలు వేసుకుంటున్నారు. అసలు అధికార యంత్రాంగం ఏమి చేస్తోందంటూ ప్రశ్నిస్తున్నారు. ఎటు చూసినా నిర్లక్ష్యపు వైఖరితో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన వ్యవహారం రోజు

03 పేజీలో

సాధారణంగా ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్సలు అందించి రోగులకు సేవలు చేయాలని నిబంధన ఉంది. కానీ జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఆర్ఎంపీలు తమ ఇష్టానుసారంగా వైద్య సేవలను చేస్తున్నారు. ప్రథమ చికిత్స కాదు ఏకంగా శస్త్ర చికిత్సలు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఈ తంతు కొనసాగుతున్నా కనీసం వాటి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.





# విద్యార్థి వైద్యంపై పోలీసులకు ఫిర్యాదు

### సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్



క్యాజువాలిటీలో టెక్నీషియనే వైద్యుడు..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్య నేపథ్యంలో నగరంలోని ఓ ప్రైవేటు పారామెడికల్ కళాశాలలో టెక్నీషియన్ విద్యను అభ్యసిస్తున్న సాయి కిరణ్ అనే విద్యార్థి పై టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ శివకుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మంగళవారం సూర్య పత్రికలో గత రెండు రోజులుగా వరుస కథనాలు ప్రచురించిన నేపథ్యంలో ఈ అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేసినట్లు తెలిపారు. అత్యవసర వైద్య విభాగ అధిపతి



02

## నూతన ఎంపీడీవోను కలిసిన టిడిపి సీనియర్ నాయకుడు కళ్యం తిప్పేస్వామి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** హీరేహాళ్ మండల అభివృద్ధి అధికారిగా ఎస్.దాసనాయక్ బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెదేపా సీనియర్ నాయకుడు కళ్యం తిప్పే స్వామి ఎంపీడీవోను కలిసి పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళ్యం తిప్పేస్వామి తమ గ్రామానికి చెందిన సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి త్వరలోనే డ్రైనేజ్, శుద్ధ జల కేంద్రం మరమ్మతులు చేపట్టే త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హులికల్ పరమేశ్వరప్ప, బోయ నాగ పాల్గొన్నారు.

## రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలో ఉన్న రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారంగా కర్ణాటక రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ధర్మస్థల ఆలయ ధర్మకర్త అయినా శ్రీ వీరేంద్ర హెగ్డే స్వామి తమ వంతు సహకారంగా ఆలయ నిర్మాణానికి రూ. 3 లక్షల రూపాయలు ఆలయ కమిటీ సభ్యుడు వీర శంకరప్పుకు నగదును అందించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి అమ్మవారి కమిటీ సభ్యులు విరాళం అందించిన వీరేంద్ర హెగ్డేను, వారి తరపున సభ్యులకు దేవాంశ సమాజం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు, దేవంశ సమాజం పాల్గొన్నారు.

## శ్రీ దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ కాశీ విశాలాక్షీ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయము నందు శ్రీ దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా శ్రీ విశాలాక్షీ అమ్మవారికి మంగళవారం ఉదయం 8.30 నుండి శ్రీ గణపతికి, శ్రీ విశ్వేశ్వర స్వామి వార్లకి, సకృదావర్తి అభిషేకము, ఆరాధన, శ్రీ విశాలాక్షీ అమ్మవారికి అభిషేకం, అలంకరణ, శ్రీ సూక్త విధాన పూజ, సహస్రనామ, త్రిశతీ, ఖడ్గమాల అష్టోత్తర శత నామ కుంకుమార్చన, ఆరాధన, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ గావించారు. అలాగే రాత్రి 6.30 నిమిషములకు శ్రీ విశాలాక్షీ అమ్మవారికి శ్రీసూక్త విధాన పూజ, సహస్రనామ త్రిశతీ, ఖడ్గమాల అష్టోత్తర శతనామ కుంకుమార్చన, ఆరాధన, హారతి, మంత్రపుష్పం, కుమారీ, సువాసినీ పూజ,ఆరాధన, హారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ధర్మకర్తల మండలి చైర్మన్, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ ధన మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రీ ధన మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు పద్మావతి అమ్మవారికి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవి మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ ధన మహాలక్ష్మి దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు శాస్త్రోక్తముగా జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు మంగళవారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు కీర్తిశేషులు వెంకటరామయ్య (రామసాగ్రం)కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## మనం చదివిన పాఠశాలలు, కళాశాలలకు చేయూత నిద్దాం

▸▸ మొదటి పేజీ తరువాయి

పాఠశాలలో అవసరమైన సదుపాయాలకు సంబంధించి జాబితాను తయారుచేసి ఉంచాలన్నారు. తద్వారా ఆ స్కూలు, కళాశాల అభివృద్ధికి తోడ్పడే విధంగా చూడాలన్నారు. ఈ జిల్లాలో చదివిన జిల్లా అధికారులు, మండల అధికారులు, కేజీబీవీ, ఒకేషనల్ ఎడ్యుకేషన్, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్, సోషల్ వెల్ఫేర్, గురుకుల, ఐటిఐ, పాలిటెక్నిక్ ల నుంచి ఒక్కొక్క వాట్సాప్ గ్రూప్ ను 7 రోజులలో తయారు చేయాలని ఆదేశించారు.

అలాగే డబ్బు సహాయం కాకుండా వస్తువు రూపంగా వారి నుండి సేకరించే విధంగా చూడాలని, దీనికి సంబంధించి స్కూలు కళాశాలలు నందు కావాల్సిన బుక్స్, పెన్, పెన్సిల్స్, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రణాళికలను 7 రోజుల లోపల తయారు చేసుకోవాలన్నారు. ఎనిమిదవ రోజు నుండి ఈ ప్రభుత్వ సెక్టార్ చదివి మంచి స్థితిలో ఆర్థిక, సాంఘిక, సేవాభావం ఉన్నవారిని ఈ వాట్సాప్ గ్రూప్ ద్వారా వారి నుండి ప్రభుత్వం సంబంధించిన విద్యాసంస్థలకు సహాయం కోరే విధంగా చూడాలన్నారు. అలాగే వారు సహాయం చేసిన వస్తువులకు రసీదులను ఇవ్వాలని, వారి నుండి ఆ వస్తువు ఎవరికి వెళ్లినది రిజిస్టర్లను నిర్వహించే విధంగా చూడాలన్నారు. పెద్ద వస్తువులయితే దానిపై ఎవరు బహుకరించిన వారి పేరును నమోదు చేసే విధంగా చూడాలని తెలిపారు. ఇది వ్యక్తిగతంగా, స్వచ్ఛందంగా వచ్చే విధంగా చూడాలని అన్నారు. అలాగే సహాయం చేసేవారు వారు చదివిన స్కూలు కళాశాలనే కాకుండా ఇతర ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలకు సహాయ సహకారాలు అందించవచ్చని తెలిపారు. అలాగే ప్రస్తుతం జిల్లా అధికారులకు పనిచేస్తున్న వారు ఈ జిల్లాలోని వారు చదివిన స్కూల్ కళాశాలకు మీ వంతు సహాయంగా వస్తువులు మరియు చిన్న పని అయినా విద్యార్థులకు పాఠశాలలకు ఉపయోగపడే విధంగా చేయాలని, ఈ పనిని మీతోనే మొదలుపెట్టే విధంగా చూడాలని అన్నారు.

దీనికి సంబంధించి ఇలాంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయాలని అన్నారు.అలాగే జిల్లా నందు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ రెసిడెన్షియల్ స్కూల్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఇలా ప్రతి ఎడ్యుకేషన్ సెక్టార్ నందు జరిగే విధంగా నెలవారి ప్రణాళికలు తయారు చేయాలని, జిల్లాలో ఎక్కువగా జరిగే విధంగా చూడాలని, శిక్షణ పొందిన వారందరికీ సర్టిఫికెట్స్ పొందే విధంగా చూడాలని, ఇవి జిల్లా నందు పెద్ద ఎత్తున జరిగే విధంగా ఎంప్లాయిమెంట్ మరియు స్కిల్ డెవలప్మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏవో కృష్ణయ్య, సర్వ శిక్ష అభియాన్ ఏడీ నాగరాజు, ఏఎంఓ చంద్రశేఖర్, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, సాంఘిక సంక్షేమ గురుకుల డి సి ఓ ఉదయశ్రీ,, కేజీబీవీ, ఐటిఐ, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి వైద్యంపై పోలీసులకు ఫిర్యాదు

▸▸ మొదటి పేజీ తరువాయి

డాక్టర్ శ్రీనివాసులు సంబంధిత వైద్యులు వైద్య సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. క్యాజువాలిటీలో నిత్యం రోగుల తాకిడి అధికం అవుతున్న నేపథ్యంలో విధుల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోగులకు వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా వైద్యులు వైద్య సిబ్బంది చొరవచూపాలన్నారు. ఇష్టాను సారంగా విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. టెక్నీషియన్ విద్యను అభ్యసిస్తున్న సాయికిరణ్ అనే విద్యార్థిపై నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నామన్నారు. సంబంధిత విద్యార్థినిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు అందిస్తామని, అతనికి సంబంధించి విద్యార్థి రిజిస్ట్రేషన్ ను సైతం రద్దు చేయాలని కోరతామన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సంబంధిత విద్యార్థిపై కఠిన చర్యలకు తాము నివేదికలు అందిస్తున్నామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ అంశానికి సంబంధించి నివేదిక అందించాలని కోరారు.

## మారెమ్మ, తాయమ్మ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలో వెలసిన మారెమ్మ దేవాలయం మరియు తాయమ్మ దేవాలయంలో అమ్మవారు దేవర జాతర ఉత్సవాల్లో రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు తెలుగుదేశం పార్టీ నాయకులు నాగభూషణం గోపాల్ నాగరాజు శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. మారెమ్మ దేవాలయంలో ఉదయాన్నే గంగను తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాన వీధుల గుండా అమ్మవారిని తలపై ఉంచుకొని మేళతాళాలతో డబ్బులతో ప్రధాన వీధుల గుండా అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి మహిళలు కుటుంబాన్ని మోస్తూ హారతి పట్టారు ఈ సందర్భంగా మారెమ్మ తాయమ్మ దేవాలయాలలో అమ్మవారికి పొట్టేళ్లను బలి ఇచ్చి వారి మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి ఏటా దసరా ఉత్సవాల్లో భాగంగా మారెమ్మ దేవర జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ సభ్యులు నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద రాజులు, కలేకుర్తి లాలెప్ప, గుడి గుండ్ల గంగాధర, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన సర్పంచ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో నందు నూతన ఎంపీడీవోగా టి లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శిగా శివరంజని పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బెలుగుప్ప సర్పంచ్ సాలిబాయి గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు కలిసి మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులకు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు ఏమైనా మా దృష్టికి వస్తే వాటిని పరిష్కరించేందుకు మా వంతు కృషి చేస్తామని ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది దేవేందర్, హారిక, సర్పంచ్ భర్త గంగ్యానాయక్, ఆనంద్ నాయక్, సిబ్బంది

## మహాలక్ష్మి అలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు

▸▸ మొదటి పేజీ తరువాయి

**పెన్న హోబిలంలో గజలక్ష్మి రూపంలో :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహూభిలంలో వెలసిన ఉద్భవ లక్ష్మీ అమ్మ వారు శుద్ద షష్ఠి ఆరో రోజు మంగళవారం గజ లక్ష్మీ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి గజలక్ష్మి అలంకారంలో కొలువు తీర్చారు. అనంతరం గజలక్ష్మి రూపంలో ఉన్న ఉద్భవలక్ష్మి అమ్మవారికి అర్చకులు విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. పట్టణములో జగదీశ్వరి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి గా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్థానిక పదవ వార్డులో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనార్థం ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. జగన్మాత మహాలక్ష్మి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని భక్తులు అమ్మ ఆశీర్వచనం తీసుకుని, తమ మొక్కులు తీర్చుకున్నారు.

## హర్యానాలో విజయంపై బీజేపీ నాయకుల హర్షం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** హర్యానా శాసనసభ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడంతో కుందుర్పి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సజ్జల వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా బిజెపి నేత ఆదినారాయణ మాట్లాడుతూ దేశంలో బిజెపి పట్ల ప్రజలకు నమ్మకం కలిగిందని అందుకే హర్యానాల విజయ దుందుభి మ్రోగించిందన్నారు. దేశంలో చిట్టచివర వ్యక్తి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడమే బీజేపీ ముఖ్య ఉద్దేశం అని, ఆంధ్రరాష్ట్రంలో కూడా ప్రజలు ఆధరిస్తే రాష్ట్రం డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సంపూర్ణ అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ గా అవతరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ గంగాధర్, రవి, మంజు యాదవ్, శివకుమార్, కిష్టయ్య, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా నాట్యాలయ వారి భరతనాట్యం ప్రదర్శన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కర్ణాటక ప్రభుత్వం, హిందూ ధార్మిక దత్తి ఇలాకె ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, బళ్లారి పట్టణంలో గాంధీ నగర్‌లోని శ్రీ కనక దుర్గమ్మ దేవ స్థానంలో గుంతకల్లుకు చెందిన శ్రీ లలితా నాట్యాలయ విద్యార్థులు భరత నాట్యం ప్రదర్శన నిర్వహించింది. ఈ కార్యక్రమం భక్తుల ఆధ్యాత్మికతను ప్రేరేపించడంతో పాటు భారతీయ సాంప్రదాయ కళా వైభవాన్ని ప్రతిబింబించిందని దేవాలయం వారు సత్కరించారు. శ్రీ లలితా నాట్యాలయ వ్యవస్థాపకురాలు లక్ష్మి దుర్గా మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా మా ప్రదర్శనను ఈ ప్రసిద్ధిగాంచిన దేవాలయంలో నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు.



# నకిలీ లీలలు

మొదటి పేజీ తరువాయి



రోజుకు దయనీయంగా మారుతుంది. ఏకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జిల్లాలో ఎలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితిపై ప్రశ్నించే వారు లేరా అంటూ ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించకుండా చెప్ప పెట్టకుండా తప్పించుకు తిరుగుతున్న వైద్యాధికారి పేరుతో గుత్తిలో ఓ వైద్యశాల వెలిసింది. అతను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత ఎనిమిది నెలలుగా కనిపించకుండా పోయాడు. అయితే అతనే ప్రధాన వైద్యాధికారిగా అక్కడ రిజిస్ట్రేషన్ చేసి ఓ ఆర్ ఎంపీ మొత్తం వ్యవహారాన్ని చెక్కబడుతున్నాడు. ఎలాంటి వైద్య ఆరోగ్య శాఖ సంబంధించిన నిబంధనలను పాటించకుండా నిబంధనలకు పూర్తిగా నీళ్లు వదిలి తన ఇష్టానుసారంగా వైద్యాన్ని అందిస్తున్నాడు. ఏకంగా సెలైన్ బాటిల్ ఎక్కించడం, అణువు కానీ చోట వైద్య సేవలను అందించడం అతని ప్రధాన వృత్తిగా మార్చుకున్నాడు. వైద్య పరిజ్ఞానం లేని సిబ్బంది కూడా వైద్య వ్యవహారాన్ని కొనసాగిస్తుండడంపై సామాన్య ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**వైద్య ఆరోగ్యశాఖ చోద్యం చూస్తోంది**

ఆర్ఎంపీలు తమ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వైద్య సేవలను అందిస్తున్న నేపథ్యంలో నిత్యం పర్యవేక్షించాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. పత్రికలు సోషల్ మీడియాలో వార్తాకసనాలు వచ్చిన తర్వాత వాటిపై ఇబ్బడి ముబ్బడిగా దాడులు నిర్వహించడం అనంతరం వాటి గురించి ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇష్టానుసారంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. వారి వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్న కనీసం చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలను తుంగలోకి తొక్కి ఇలా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం : ఏవో పృథ్వి సాగర్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ , అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ మాట్లాడుతూ వివిధ పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించడం జరిగినది. వివిధ శాఖలలో ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించి, అనంతరం వివిధ పంటలను పొలాలను పరిశీలించి రైతులకుతగు సూచనలను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, గ్రామ రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్ తిమ్మన్న, వెటర్నరీ అసిస్టెంట్ విజయ్ కుమార్ రైతులు పాల్గొనడం జరిగింది.

## కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు వస్తుంది

**- తహశీల్దార్ ఫణి కుమార్**



**కనేకల్లు మేజర్ న్యూస్ :** కనేకల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు బదిలీ అయ్యారు. ప్రభుత్వ అధికారులు కష్టపడి పని చేస్తేనే గుర్తింపు వస్తుందని ప్రజలకు మంచి పాలన అందించగలమని తహశీల్దార్ ఫణికుమార్ అన్నారు. కనేకల్ మండలం తహసిల్దార్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బదిలీ వీడ్కోలు పలికారు. డిప్యూటీ తహశీల్దార్ రఘురామిరెడ్డి సర్వేర్ రామ్మోహన్ సీనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి వీఆర్వో ప్రభాకర్, రఘునాథ్, రమేష్, ప్రదీప్, రంగప్ప నాయుడుకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది వారి వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ





**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దారు కార్యాలయం కాంపౌండ్ చుట్టూ ముళ్ళ పోదులు, పిచ్చి మొక్కలు, అపరిశుభ్రంగా ఉండడం చూసి అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి మొక్కలు వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు స్పందించి జేసిబితో చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను, కంపలను తొలగించడం జరిగింది.

## తహశీల్దార్ కార్యాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**తహశీల్దార్ కార్యాలయాలన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్**



కూడేరు, మేజర్ న్యూస్ : తహశీల్దార్ కార్యాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం కూడేరు తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రికార్డ్ రూమ్ లను పరిశుభ్రంగా ఉంచాలని మరియు రికార్డులను క్రమ పద్ధతిలో అమర్చి వాటి యొక్క వివరములు తెలుపు విధంగా సూచన కార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు గదికి సంభంధించిన రిజిస్టరును నిర్వహించాలన్నారు. అన్ని కార్యాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఉద్యోగులు అందరూ నిర్ణీత సమయంలో కార్యాలయానికి హాజరు కావాలన్నారు. భూమి సమస్యలు మరియు రెవెన్యూ సేవల మీద ప్రత్యేక దృష్టి ఉంచి వాటిని నిర్ణయించిన సమయంలో పరిష్కరించాలన్నారు. అలాగే కార్యాలయం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని జెసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతాం : సీఐ నీలకంటేశ్వర



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంటేశ్వర్లు తెలిపారు. నాకాబందిలో భాగంగా మంగళవారం ఉదయం మండల పరిధిలోని అప్పలేపల్లి గ్రామంలో నాగబంది నిర్వహించిన సీఐ ఇద్దరు మట్కా బీటర్లను అరెస్ట్ చేశారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఎక్కడైనా మట్కా, పేకాట అసాంఘిక కార్యకలాపాలు జరిగితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అలాంటి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం అనంతరం కొందరికి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీఐ మండలంలోని పలు వివరాలను స్థానిక పోలీసులు ద్వారా తెలుసుకున్నారు.

## శ్రీ నెట్టికంటి ఆలయంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవు

**- ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి**

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం శ్రీ స్వామివారి దర్శనార్థమై విచ్చేయు భక్తులు తమ మొబైల్ ఫోన్లను, కెమెరాలను ఆలయంలోకి అనుమతించబడదని ఉపకమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె వాణి తెలిపారు. దేవస్థాన ఆలయ ప్రాంగణంలో కోతులు (వానరములు) ఎక్కువగా ఉండడం ద్వారా భక్తుల మొబైల్ ఫోన్లు, బ్యాగులు లాక్కెళ్ళిపోతున్నందున భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ అధికారులు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, భక్తుల యొక్క బ్యాగులను, విలువైన వస్తువులను లాకర్ కౌంటర్ నందు భద్రపరచుకొని శ్రీ స్వామివారి దర్శనానికి భక్తులు రావాలని తెలియజేశారు.

## పంటలు సాగు చేసిన రైతులందరూ ఈకేవైసీ చేసుకోండి

**సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ**



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మంగళవారం బొచ్చు పల్లి గ్రామపంచాయతీ నందు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో వేరుశనగ పంట పొలాలను సందర్శించి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని 2024 ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఈ పంట నమోదు చేసిన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారిణి తనిఖీ చేశారు ఈ పంట నమోదు అయిన ప్రతి ఒక్క రైతు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు ప్రభుత్వం నుండి పరిహారం తదితర వాటిని పొందాలంటే తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క రైతు సేంద్రీయ పద్ధతులతో వ్యవసాయం చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని సేంద్రీయ వ్యవసాయంతో అత్యధిక లాభాలు గడించవచ్చని సస్యరక్షణ పద్ధతులు అవలంభించడం వలన చీడపీడలు నివారించవచ్చునని డ్రోన్ పద్ధతి ద్వారా రైతులందరూ మందులు పిచికారి చేయవచ్చునని ప్రతి రైతు పంట మార్పిడి చేయాలని రైతులందరూ తమ పొలంలోని గట్లు వెంబడి వ్యవసాయతర భూముల యందు ఎర్రచందనం టేకు తదితర ఉద్యాన మొక్కలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చెట్లను విరివిగా పెంచుకోవాలని సూచించారు. 50% రాయితీతో జింక్ జిప్సం బోరాన్ అందించాలని రైతులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారణి గౌరి, ఏఈఓ ఆంజనేయులు, ఆర్ ఎస్ కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**- జిల్లా మలేరియా అధికారులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరిగిన ఆశా కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు మరియు ఉప మలేరియా అధికారి సత్యనారాయణ మంగళవారం పాల్గొన్నారు. ముందుగా మండల పరిధిలోని గంగవరం గ్రామంలో మలేరియా అధికారులు సందర్శించి ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరముల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే దోమలు ప్రబలకుండా ఉండడానికి డ్రై డే ఫ్రైడే కార్యక్రమం ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిలో నిర్వహించాలని ప్రజలకు తెలియజేశారు. అనంతరం బెలుగుప్ప పీహెచ్సీలో జరిగిన ఆశా కార్యక్రమంలో మలేరియా అధికారులు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త గ్రామంలోని ప్రతి ఇంటిని కచ్చితంగా సందర్శించి డ్రై డే ఫ్రైడే కార్యక్రమం అమలు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే ప్రతి ఆశా కార్యకర్త ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా చూసుకోవాలని, ప్రజలు కనీసం వారానికి ఒకసారి అయినా తమ ఇండ్లలోని నీరు నిల్వ ఉన్న తొట్టెలను డ్రమ్ములను కడిగి అరబెట్టి కనీసం ఒక గంట ఎండిన తర్వాత నీటిని నింపుకునే విధంగా వారికి తెలపాలని, దోమల ద్వారా వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధుల గురించి ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, ఎంపీహెచ్వో విజయ్ కుమార్, మలేరియా సబార్డినేట్ ఆఫీసర్ తిరుపాలయ్య, సూపర్వైజర్ వెంకట రమణ, వసంత, ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఈఓఆర్డిలను సన్మానించిన సర్పంచులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నూతన ఈవోఆర్డిగా వై నాగేశ్వర శాస్త్రి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బెలుగుప్ప, నక్కలపల్లి సర్పంచులు సాలి భాయి, రామిరెడ్డి కలిసి మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఈఓఆర్డి నాగేశ్వర శాస్త్రినీ శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డి మాట్లాడుతూ గ్రామాలలో ఏమైనా డ్రైనేజీ, నీటి సమస్య ఉంటే పంచాయతీ సెక్రెటరీ, ఆధ్వర్యంలో సమస్యలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు నాయక్, గంగ్యా నాయక్, ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాయల్ మధు..!!

▸▸ మొదటి పేజీ తరువాయి





ఫామ్ హౌస్ ప్లాట్ లకు సంబంధించిన హక్కుదారుల ఒరిజినల్ పత్రాలు

**రాచానపల్లిలో కబ్జాల మోత..**

**కాంపౌండ్ ఆవరణం నిండా బాధితుల ప్లాట్లే..**

దినదిన అభివృద్ధి చెందుతున్న అనంత నగరంలో భూ ధరలకు ఏనాడో రెక్కలు వచ్చాయి. రియల్ దందాలో ఆరితేరిన రాయల్ మధు తనదైన శైలిలో అనంత నగరానికి సమీపంలో ఉన్న రాచానపల్లిలో కబ్జా మోత మోగించాడు. రాచానపల్లి పొలం 216/2 లో అశ్వర్థ నారాయణకు చెందిన శ్రీ సాయి దేవా ఎస్టేట్స్ లేఅవుట్ ను చెరపట్టాడు. అశ్వర్థ నారాయణ వద్ద మూడు సెంట్లు, నాలుగున్నర సెంట్లు, ఐదున్నర సెంట్లు కొనుగోలు చేసిన వారి ప్లాట్లను ఆక్రమించి ఏకంగా కాంపౌండ్ వాల్ నిర్మించాడు. అందులో స్విమ్మింగ్ పూల్ లాంటి గోతిని కూడా తీసి తాత్కాలిక మినీ ఫామ్ హౌస్ లాంటిదే నిర్మించాడు.



## మాకు న్యాయం చేయండి..

అశ్వర్థ నారాయణ శ్రీ సాయి దేవా ఎస్టేట్స్ లేఔట్ సర్వేనెంబర్ 216/2 ఫ్లాట్ నెంబర్ 177 (బి) 5.78 సెంట్ల స్థలాన్ని సౌభాగ్యమ్మ కొనుగోలు చేసింది. తమ స్థలాన్ని కబ్జా చేసినట్లు ఆమె మనవడు చంద్రశేఖర్ రెడ్డికి తెలియడంతో మధు తో గొడవ పడ్డాడు. మార్కెట్ ధర చెల్లిస్తానని మొదట్లో మభ్యపెట్టి కాంపౌండ్ వాల్ కట్టిన తర్వాత మీ అంతు చూస్తానని బెదిరించడంతో బాధితులు తమకు న్యాయం చేయాలని వాపోయారు.

**● బాధితుడు సౌభాగ్యమ్మ మనవడు చంద్రశేఖర్ రెడ్డి..**

## 5.78 సెంట్ల ప్లాట్‌ను ఆక్రమించాడు..

ఏప్రిల్ 2001వ సంవత్సరంలో అశ్వర్థ నారాయణ శ్రీ సాయి దేవా ఎస్టేట్స్ లేఔట్ సర్వేనెంబర్ 216/2 ఫ్లాట్ నెంబర్ 177 (ఏ) 5.78 సెంట్ల స్థలాన్ని నా భార్య సునీత పేరిట కొనుగోలు చేశాను. ఈ స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి రాయల్ మధు 2021 లో దొంగ పత్రాలు చూపి కబ్జా చేశాడు. ఎందుకు మా స్థలంలో పనులు చేస్తున్నారని నిలదీయడంతో తాను మార్కెట్ ధర చెల్లిస్తానని మభ్యపెట్టే ప్రయత్నం చేశాడు. రోజుల వ్యవధిలోనే కాంపౌండ్ వాల్ నిర్మించాడు. కాంపౌండ్ వాల్ ఎలా నిర్మిస్తారని ప్రశ్నించడంతో మీకు దిక్కున్న చోట చెప్పుకోవాలని.. కోర్టులో తేల్చుకోవాలని మధు చెప్పాడు. దీంతో 2021 డిసెంబర్లో పోలీస్ స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు చేశాను.

**● బాధితుడు సునీత భర్త జి. గోవిందరెడ్డి**



**లాక్‌డౌన్‌లో కబ్జాల లాటరీ..**

యావత్ ప్రజానీకం కరోనా లాక్ డౌన్ సమయంలో బ్రతికితే చాలు రా నాయనా.. అని బిక్కుబిక్కు మంటూ ఊపిరి తీసుకుంటున్న సమయంలోనే రాయల్ మధు కబ్జాల లాటరీ కొట్టాడు. ఆ సమయంలో శ్రీ సాయి దేవా ఎస్టేట్స్ లేఔట్‌లో పలువురికి చెందిన ఫ్లాట్లను ఆక్రమించేసి దొంగ పత్రాలు సృష్టించాడు. అయ్యా ఇదేమిటి.. ఇది మా ఫ్లాట్ అని హక్కుదారులు నిలదీయగా అప్పటికప్పుడు సర్ది చెప్పే ప్రయత్నం చేస్తూ.. నా వద్ద కూడా పత్రాలు ఉన్నాయని దొంగ పత్రాలు చూపించాడు. హక్కుదారులు గట్టిగా నిలదీయడంతో మీకు డబ్బులు చెల్లిస్తానని మాట ఇచ్చి మభ్య పెట్టాడు. ఇంతలోనే హక్కుదారులు తిరిగి తమ ఫ్లాట్లలోకి వచ్చేసరికి కాంపౌండ్ వాల్ నిర్మించి, స్విమ్మింగ్ పూల్ గొయ్యి తీసేసాడు. ఇక మీకు డబ్బులు ఇచ్చేది లేదు అని ప్లేట్ ఫిరాయించడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.



## ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దందాకోర్

**రాయల్ మధు రాచానపల్లి సర్వే నంబర్ 216/2 లో చేసిన పలు ఆక్రమణలను ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గరుండి కాపాడుతూ దందాకోర్ వ్యవ హారాన్ని నడిపినట్లు బాధితులు వాపోయారు. అంతేకాదు తన అనుచరుడి పేరు మీద దొంగ పత్రాలు సృష్టించి హక్కుదారుల ఫ్లాట్లను కబ్జా చేసిన ఉదంతం చోటు చేసుకుంది. తనకు అన్ని విధాలుగా సహకరిస్తున్న ఆ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు రాయల్ మధు తన సొంత ఆస్తిగా కబ్జా చేసిన 36 సెంట్లు స్థలాన్ని కట్టబెట్టిన వైనం హక్కుదారుల పక్కా ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

## అదే సర్వే నంబర్‌లో మరో బాగోతం..



**న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితుడు రంగనాయకులు..**

రాచనపల్లి పొలం శ్రీ సాయి దేవా ఎస్టేట్స్ లేఅవుట్ సర్వేనెంబర్ 216/2 లో మరో బాగోతం వెలుగు చూసింది. 2018లో అదే సర్వేనెంబర్ ప్లాట్ నెంబర్ 190 లో నారా నరేంద్ర చౌదరి 3.30 సెంట్లు, అతని అల్లుడు కాకర్ల రంగనాయకులు 191 ప్లాట్ నెంబర్ లో 3.30 సెంట్లు కొనుగోలు చేశారు. వీరికి చెందిన ప్లాట్లను కూడా రాయల్ మధు కబ్జా చేశాడు. దీంతో వీరు 2020లో పోలీస్ స్పందనలో ఫిర్యాదు చేయడంతో అప్పటి పోలీసు ఉన్నతాధికారులు రూరల్ పోలీస్ స్టేషన్‌కు రెఫర్ చేశారు. ఆ సమయంలో ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ తన ఇంటికి పిలిపించి స్పందనలో ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి చేసి, తమ ఇద్దరికీ కొంత మొత్తం అడ్వాన్స్ రూపంలో ఇచ్చే ప్రయత్నం చేశాడని.. ఆ తర్వాత కొద్ది రోజులకు ఆ పోలీస్ అధికారి అడ్డం తిరిగాడని వాపోయారు. దొంగ పత్రాలు పుట్టించడంతో కోర్టును ఆశ్రయించామని.. కోర్టులో కేసు ఉండగానే మధు కాంపౌండ్ వాల్ నిర్మించాడని వాపోయారు. ఇది కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కిందకు వస్తుందని చెప్పినా వినకుండా తమను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్కడ పనులు మొదలు పెట్టారని ఆవేదన చెందారు.

## పోలీస్ స్పందనలో ఫిర్యాదు..

### రూరల్ పోలీస్ స్టేషన్లో మధు పై కేసు నమోదు..

రాచానపల్లి పొలం సర్వే నంబర్ 216/2 లో ప్లాట్ నెంబర్ 177(ఏ) 5.78 సెంట్లు కొనుగోలు చేసిన సునీత భర్త జి. గోవింద్ రెడ్డి, అదే సర్వే నంబరు ప్లాట్ నెంబర్ 177/(బి) కొనుగోలు చేసిన సౌభాగ్యమ్మ మనవడు తమ ఫ్లాట్లను రాయల్ మధు ఆక్రమించాడని 2021 డిసెంబర్లో పోలీస్ స్పందన కార్యక్రమంలో అప్పటి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆయన రూరల్ పోలీస్ స్టేషన్‌కు రెఫర్ చేయడంతో మధు పై కేసు నమోదు చేశారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని బాధితులు వాపోతున్నారు. పోలీసులు తమలాంటి సామాన్యులకు న్యాయం చేయకుండా తమ భూములను ఆక్రమించిన వారికే వత్తాసు పలకడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

---

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# ఉన్నతాధికారుల డిషుం డిషుం

- రచ్చకెక్కిన వ్యవహారం
- అధికార దుర్వినియోగంతో ఇష్టానుసారంగా వ్యవహారం
- సర్వత్రా విమర్శలు
- వైద్య సేవలు గాలికి వదిలేశారు
- ఉన్నతాధికారి చోద్యం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇద్దరు ఉన్నతాధికారుల మధ్య డిషుం డిషుం వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. గత రెండు రోజుల నుంచి ఈ వ్యవహారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారాన్ని చలాయించుకునేందుకు ఓ ఉన్నతా ధికారిని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసు పత్రి వ్యవహారంలో అతిగా పెత్తనం చెలాయించడంతో విసుగెత్తిపోయిన ఉన్నతాధికారులు సైతం తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించడంతో తీవ్ర దుమారం రేగింది. తన విధులకు అడ్డంకి గా మారి ఆసుపత్రిలో మొత్తం వ్యవహారాన్ని చెక్కబడుతున్న నేపథ్యంలో వారిద్దరి మధ్య నెలకొన్న అసంతృప్తి వ్యవహారం తోనే ఆమె తన బాధ్యతలనుంచి తప్పుకుంటు న్నట్లు ఏకంగా రాజీనామా పత్రాన్ని ఉన్నతాధి కారికి నివేదించింది. తాను ప్రస్తుతం తనపై అతి ఒత్తిడి కారణంగా కనీసం తనకు తన బాధ్యతలపై పూర్తి ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలోనే తాను ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది.

**రంగంలోకి మరో ఉన్నతాధికారి**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మొత్తం వ్యవహా రాన్ని చెక్కబెట్టేందుకు సెలవు పై వెళ్లిన ఓ ఉన్నతాధికారిని ఆసుపత్రికి చెందిన ఉన్నతాధి కారి రంగంలోకి దించారు.




ఆయన సెలవు పై వెళ్ళినప్పటికీ తన అవసరం ఉందంటూ వెంటనే విధులలోకి చేరాలని ఆదేశించారు. దీంతో ఆయన మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులలోకి చేరి ఆసుపత్రిలో నెలకొన్న అసంతృప్తి వ్యవహారాలను కొంతమేరకు చెక్కబెట్టారు. ఈ వ్యవహారంలో ప్రస్తుతం పండుగ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో పండుగ అనంతరం ఈ వ్యవహారాన్ని సర్దుబాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన సూచన మేరకు ఈ వ్యవహారాన్ని చక్కబట్టారు. తన రాజీనామాకు ఎలాంటి వచ్చేది లేదని కేవలం తాను అనారోగ్య కారణాల కారణంగా రాజీనామా చేస్తున్నట్లు ఆమె తన రాజీనామా పత్రంలో నివేదికను అందించింది. ఆసుపత్రి పరిధిలో అభివృద్ధి ఇతర అంశాలను పూర్తిస్థా యిలో తాను పర్యవేక్షించి అత్యంత పకడ్బందీగా వ్యవహారాన్ని నడుపుతుంటే కొందరు ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఈ అంశాన్ని పక్కనపెట్టి కొత్త అంశానికి తెరలేపినట్లు తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి వ్యవహారం ప్రతిరోజు చర్చనీయాంశం అవుతు న్న నేపథ్యంలో ఆసుపత్రిని చక్క పెట్టాల్సిన ఉన్నతాధికారి పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుండడంతో కనీసం ఆయన ఉద్యోగులు సిబ్బంది వైద్యులు పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

**సమర్థవంతమైన అధికారి అవసరం**

ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దుష్టశక్తుల పాలన అంతం వందించేందుకు ప్రత్యేకమైన అత్యంత సమర్థవంతమైన అధికారి ఎంతో అవసరమని ప్రస్తుతం ఉన్న వైద్యులు తమ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ చేసిన సమర్థవంతమైన వ్యక్తి ఆసుపత్రిలోనే ఉన్నారని ఆయన బాధ్యతలు స్వీకరిస్తే ఆసుపత్రి వ్యవహారం అంతా చక్కబడు తుందని అంటున్నారు. ఆయనకు బాధ్యతలు అప్పగిస్తే మొత్తం వ్యవహారం ఒక తాటిపైకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయనకు అధికారాన్ని అందించడం ఏమాత్రం ఇష్టం లేని ఉన్నతాధికారి ఆయన గురించి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల వద్ద ఆసుపత్రికి చెందిన ఓ ఉన్నతాధికారి తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఆయనకు మద్దతుగా ఉన్న వారి పట్ల కూడా ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారుల వద్ద వారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ వారి ఔన్నత్యాన్ని సైతం తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆసుపత్రి వ్యవహారం పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భక్తులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని 1వ డివిజన్‌లోని లెక్చరర్స్ కాలనీ సమీపంలో ఉన్న శంభులింగేశ్వరస్వామి దేవాలయంకు వెళ్లే భక్తులపై స్థానికంగా తాత్కాలికంగా గుడిసెలు వేసుకున్న కొందరు దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, తక్షణమే రెవిన్యూ, పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటి సభ్యులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. కాలనీ చెందిన బి.హనుమంతు, డి.దస్తగిరి, రంగనాథ్, వి.గణపతి, ఎన్.చంద్రమౌళిలు మాట్లాడుతూ తాత్కాలిక గుడిసెలు వేసుకున్న వారిని కొందరు రెచ్చగొట్టించి ఆలయానికి వెళ్లే భక్తులపై దాడులు చేస్తూ, సెల్‌ఫోన్లు లాక్కొని పోలీసులకు పట్టిస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటివల ట్యూషన్ నాగేంద్ర అనే ఆలయ కమిటి సభ్యుడిని ఏకంగా చెట్టుకు కట్టివేసి పోలీసులకు అప్పగించారని, వారం రోజుల క్రితం సోమవారం ఆలయానికి వచ్చిన మఠం బసవరాజు వ్యక్తి సెల్‌ఫోన్ లాక్కొని అందులోని డేటాను తొలగించి బెదిరించారని, పోలీసులకు కూడా లేని అధికారాలు తమకే ఉన్నట్లు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇక్కడ స్థానికంగా గుడిసెలు వేసుకున్న తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అనంతపురము రూరల్ మండల సర్వేయర్ బాధ్యతల స్వీకరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల సర్వేయర్‌గా బండి రఘునాథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బుక్కరాయసముద్రం మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ సర్వేయర్‌గా పనిచేస్తున్న ప్రతాప్‌రెడ్డి బుక్కరాయసముద్రం మండలంకు బదిలీపై వెళ్లారు. నూతన సర్వేయర్ బండి రఘునాథ్ మాట్లాడుతూ సర్వే పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజలను కార్యాలయం చుట్టు తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు భూముల సర్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## బంగారు పతకాల హీనా పైజా

### – జిల్లా స్థాయిలో రెండు బంగారు పతకాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ స్కేటింగ్ క్రీడ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో నగరంలోని పాతూరుకు చెందిన హీనా పైసా అత్యంత ప్రతిభను చాటింది. ఏకంగా రెండు బంగారు పతకాలను సాధించి ఔరా అనిపించింది. జిల్లా నుంచి రాష్ట్ర జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న ఈ చిన్నారి జిల్లాలో మరోసారి తన సత్తాను చాటుకుంది. ఈ సందర్భంగా చిన్నారిని పలువురు అభినందించారు.

## దాతను సన్మానించిన వైద్యాధికారులు



తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మండలంలోని పెన్నబడివాండ్లపల్లి విష్ణు రెడ్డి ఆస్పత్రికి వచ్చే రోగులకు ఉపయోగకరమై నటువంటి 4 మంచాలు, 4 పరుపులు విరాళంగా అందజేశారు. మంగళ వారం ఆస్పత్రి వైద్యాధికారులు అఫ్తాఫ్, ఆశ్రీత సమక్షంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ లు పెన్నబడి విష్ణు రెడ్డి కి పూలమాలలు వేసి దృశ్యాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అఫ్తాఫ్ మాట్లాడుతూ ఆసుపత్రి నందు రోగులకు ఎంతో ఉపయోగకరమైనటువంటి మంచాలు, పరుపులు విరాళంగా అందించడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమా



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయాన్ని మంగళ వారం ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రాంథాలయ కార్యదర్శి రమా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠకులకు అనువైనటువంటి పుస్తకాలతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే పలు పుస్తకాలు గురించి పాఠకులకు వివరించాలని. సెస్ వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల యాధికారి మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో

# ఖాళీ సీట్లను మెరిట్ ఆధారంగానే భర్తీ చేస్తాం

### – విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన వసతుల కల్పనకు కృషి చేస్తా – నూతన డీసీవో ఏ.ఉదయశ్రీ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురము జిల్లాలోని 16 అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఎక్కడ ఖాళీ సీట్లు ఉన్నా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రవేశ పరీక్షలో మెరిట్ ర్యాంకు, క్యాస్ట్ ర్యాంకు ఆధారంగానే సీట్లు కేటాయించనున్నట్లు నూతన డీసీవో (ఎఫ్‌ఏసీ) ఏ.ఉదయశ్రీ తెలిపారు. మంగళ వారం ఆమె కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర అంబేద్కర్ గురుకులాల సోసైటి సెక్రటరి ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వుల మేరకు కురుగుంట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న తాను ఉమ్మడి అనంతపురము జిల్లా డీసీవోగా (ఎఫ్‌ఏసీ) ఈనెల 3న బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం, అదనపు సీట్లు మంజూరైన 6,7,8 తరగతుల్లో ఎక్కడ ఖాళీ సీట్లు ఉన్నా గుర్తించి మెరిట్ జాబితాలో తదుపరి ఉన్న విద్యార్థులకు మెరిట్‌ను అనుసరించి పారదర్శకంగా సీట్లు కేటాయిస్తామని, ఏవైనా అర్ఫన్,సెమి అర్ఫన్, ప్రత్యేక అవసరాల తల్లితండ్రుల పిల్లలను మాత్రం కలెక్టర్ అనుమతితో భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఇక పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా మెరుగైన విద్య అందించడంతో ప్రభుత్వ మెను ప్రకారం విద్యార్థులకు కచ్చితంగా నాణ్యమైన భోజనం, వసతి సౌకర్యాలు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని నూతన డీసీవో ఉదయశ్రీ తెలియజేశారు. గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, టీచింగ్ పోస్టులను గుర్తించి జిల్లా కలెక్టర్, సోసైటి రాష్ట్ర కార్యాలయానికి నివేదిక పంపి వాటికి భర్తీకి చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు.

రాష్ట్ర సోసైటి కార్యాలయంలో జాయింట్ సెక్రటరి-2గా విధుల్లో చేరిన గత డీసీవో ఉమ్మడి అనంతపురము జిల్లా డీసీవోగా విధులు నిర్వహించిన ఏ.మురళీకృష్ణపై గత రెండేళ్లగా వరుసగా అడ్మిషన్ల ప్రక్రియలో పారదర్శకత పాటించలేదని, సిఫార్సులు లేఖలకు మెరిట్ లేకున్నా ఇచ్చారని వరుసగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెలువెత్తాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం కూడా డీసీవో అడ్మిషన్ల ప్రక్రియ అస్తవ్యస్తంగా మార్చారని, అవకతవకాలు జరిగాయని సూర్య దినపత్రికలో వరుసగా కథనాలు ప్రచురితమయాయి. డీసీవో ఏ.మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని దళిత విద్యార్థి సంఘాలు దాదాపు రెండు నెలలు పాటు ఆందోళనలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడి, ఆమరణ నిరహర దీక్షలు సైతం నిర్వహించారు. డీసీవోపై వరుస ఫిర్యాదులు, ఆరోపణలు నేపథ్యంలో రాష్ట్ర సోసైటి సెక్రటరి ప్రసన్న వెంకటేష్ అనంతపురము జిల్లాలో ఉన్న పరిస్థితులను దృష్ట్యా వెంటనే రాష్ట్ర కార్యాలయంలో జాయింట్ సెక్రటరిగా-2 (అకాడమిక్ సెక్షన్‌లో ఓడి బెసిస్) పై విధులు నిర్వహించాలని గత నెల సెప్టెంబర్ 27న ఉత్తర్వులు జారీ చేశారు. డీసీవో ఏ.మురళీకృష్ణ అక్టోబర్ 3న జిల్లాలో రిలీవై 4న రాష్ట్ర సోసైటి కార్యాలయంలో జాయింట్ సెక్రటరిగా-2 విధుల్లో చేరారు.

# మోగిన జిల్లా నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికల నగారా

### – ఈనెల 16న నామినేషన్ల దాఖలు – 23న పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియ – ప్యానెల్ ప్రకారం ఎన్నికల నిర్వహణ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయింది. ఈనెల 5వ తేదీన ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎన్నికల అధికారిగా అసిస్టెంట్ రిజిస్ట్రర్ చంద్రశేఖర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం ఎన్నికల ప్రక్రియకు సంబంధించి షెడ్యూల్ ను నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న నోటీస్ బోర్డులో పూర్తి వివరాలను వెల్లడిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీన నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. 17న వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఉంటుందని, 18న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు. ఈనెల 23వ తేదీన ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పోలింగ్, అదే రజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా అనంత పురం జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ట్రెజరర్ తో పాటుగా ఐదు మంది ఈసీ సభ్యులను ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నికలలో రెండు ప్రధాన పానెల్ అభ్యర్థులు బరిలో నిలుస్తారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే వారితో పాటుగా ఆయా ప్రధాన విధానాలకు సంబంధించి స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో నిలుస్తారని వారి బలాబలా నేపథ్యంలో డైరెక్ట్ ప్యానెల్ కూడా ఎన్నికల ప్రక్రియలో బరిలో ఉంటుందని నర్సులు వెల్లడిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఏపీ ఎన్జీవో, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్, ఏపీ నర్సింగ్ అసోసియేషన్ ల ఉమ్మడి అభ్యర్థులు బరిలో ఉంటారని వివిధ రకాలుగా ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. పండుగ అనంతరం ఈ అంశానికి సంబంధించి పూర్తి అవగాహన రానుంది. బరిలో నిలిచే వారి బలాబలాల ఆధారంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది. గత ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించకుండా దాటివేసిందని అయితే ప్రస్తుతం నర్సులు ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా తమ సత్తా చాటాలని చూస్తున్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామ సమీపంలోని సుబ్బయ్య నారవ వద్ద వున్న మామిడితోట వున్న గదిలో మహిళ అనుమానాస్పదంగా మృతిచెందింది. పోలీసుల, బంధువు లు తెలిపిన వివరాల మేరకు....విజయవాడ ఏఎస్ఐగా పనిచేస్తున్న కృష్ణమూర్తికి చెందిన మామిడి తోటలో పెనుగొండ పట్టణానికి చెందిన మృతురాలు రామలక్ష్మమ్మ గత ఏడాదిగా మామిడి తోటకు కాపలాగాపనిచేస్తుంది. అయితే మంగళవారం మృతురాలు రామ లక్ష్మమ్మను చూసేం దుకు కుమారుడు తోట వద్దకు రాగా రామలక్ష్మమ్మ ఒంటిపై రక్తపు గాయాలతో మామిడి తోటలో ఉన్న గదిలో విగతజీవిగా పడి ఉండడం చూసి మృతురాలు కుమా రుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం తెలుసు కున్న కదిరి డిఎస్పి శివ నారాయణ ఆధ్వర్యంలో అమడగూరు ఎస్ఐ వెంకటనారాయణ, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతిచెందిన గది ఆవరణాన్ని, మృతదేహంపై రక్తపు మరకలను పరిశీలించి మహిళా మృతి గల కారణాలను పోలీ సులు పలు కోణాలలో దర్యాప్తు చేపట్టారు.

## వన్యప్రాణి సంరక్షణపై రాకుంటపల్లి వాసులకు అవగాహన

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని రాకుంటపల్లి గ్రామంలో వన్యప్రాణి సంరక్షణ అవగాహన కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరిప్రసాద్ మాట్లాడు తూ వన్యప్రాణులను కాపాడే బాధ్యత మనందరి పై ఉందని, వన్య ప్రాణులను వేటాడటం, లేదా బంధించడం చట్టరీత్యా నేరమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు జె.సి.వెంకటేశులు, జి.అనిల్ కుమార్, ఆర్.స్రవంతి పాల్గొన్నారు.



# చేనేత క్లస్టర్ ఏర్పాటుకు మంత్రి కృషి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేసి నేతన్నలలో ఆశలు చిగురింపచేస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు అభినందనీయులని బీజేపీ నాయకులు, చేనేత ప్రముఖులు గిర్రాజు నగేశ్ పేర్కొన్నారు. మంగళవారం ధర్మవరంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అడుగంటి పోతున్న తరుణంలో మంత్రి తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నేతన్నలకు మళ్లీ ఊరట లభించనుందన్నారు. సత్యసాయి జిల్లాలో 28,500 చేనేత కుటుంబాలుండగా ఇందులో ధర్మవరం పట్టణంలో 12,800 చేనేత పరిశ్రమ మనుగడపై ఆదారపడి జీవిస్తున్నారన్నారు. గతంలో చేనేత క్లస్టర్ వల్ల ఒక్కొక్లస్టర్ నుంచి 200 చేనేత కార్మికులు వృత్తినైపుణ్యం, శిక్షణ తీసుకుని పట్టుచీరను అందంగా తయారుచేసే పరిస్థితి ఉండేదని, మరమగ్గాల రాకతో పూర్తిగా పరిశ్రమ తుడుసుకుపెట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వం స్పందించి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముడిపట్టుపై కిలోకు రూ.500 చొప్పున రూ.2వేలు బ్యాంకు ఖాతాకు జమచేసేవారని, గత వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దుచేయడం వల్లనేతన్నలకు తీవ్ర ఇబ్బందులు కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ధర్మవరంలో తయారు చేసిన చీరలను కంచిపట్టు చీరలుగా మార్కెట్లో ఉంచి మన ధర్మవరం ఇమేజ్ను దెబ్బతీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# రాజకీయాలకు అతీతంగా పట్టాలు సాధించుకున్నాం



**- ప్లంబర్స్ అసోషియేషన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పొట్ట కూటి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేసే ప్లంబర్ వృత్తిమాది. అయితే కొందరు వ్యక్తులు కోర్టుకు వెళ్లడం ద్వారా 2022లో ప్లంబర్స్ అసోషియేషన్కు ఆ భూమిని కేటాయిస్తూ కోర్టు తీర్పునివ్వడంతో ప్రభుత్వ పెద్దల సహకారంతో ఉన్నభూమిని పంచుకోవడం జరిగిందని, ప్లంబర్స్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 650-2 సర్వే నెంబర్ లో 20 సంవత్సరాల క్రితం అసోసియేషన్ కింద ఉండే ప్లంబర్స్కు పట్టాల కోసం ప్రభుత్వం స్థలం కేటాయించిందన్నారు. అయితే కొందరు వ్యక్తులు కోర్టుకు వెళ్లడంతో అప్పటి నుంచి పెండింగ్లో పడుతూ 2022లో హైకోర్టు ప్లంబర్స్ అసోషియేషన్కు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. తీర్పు అనంతరం అప్పటి ఆర్డీఓ మమ్మలను ప్రతిపాదలను సైతం పిలిపించి రాజీ చేసి కలిసి ముందుకు వెళ్లాలని సూచించడంతో అందుకు సమ్మతించామన్నారు. మొదట్లో 53 మందికి పట్టాలు ఇవ్వగా ఒక్కొక్కరికి రెండున్నర నుంచి 3 సెంట్లవరకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ 20ఏళ్ల వ్యవధిలో ఆ భూమిని కొందరు కబ్జా చేయగా 1.34 ఎకరాల్లో ఒక్కొక్కరికి 1.25 సెంట్ల చొప్పున పంచగా ప్లంబర్స్ని కొందరు ముఖ్యులు 20ఏళ్ల నుంచి కోర్టు ఖర్చులు భరించడంతో వారికి మాత్రం రెం డుపట్టాలు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతివాదులకు సైతం ఒక్కక్కరికి మూడు పట్టాలు ఇచ్చి ఎవరికి ఇబ్బందులు కల్గకండా రాజీ మార్గంలో వెళ్లామన్నారు. అయితే గౌడుగు నాగరాజు,సోము, మరో ఇద్దరు 20 రోజుల క్రితం తమ వద్దకు వచ్చి తాము నిర్మాణ పనులు చేస్తుంటే ఆపేయాలని లేదంటే రూ.50లక్షలతో పాటు 15 సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. అలా ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించినందుకు ఏకంగా జేసీబీలు తెచ్చి నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండా నానా దుర్భాషలాడారన్నారు. అందుకు ఎన్డీఏ కూటమి కూడా సహకరించిందంటే తమవైపు న్యాయం ఉండటం వల్లనే తమకు సహకరించారన్నారు. సాదారణంగా ఎవరైన కష్టాలను పరిష్కరించుకోవాలంటే అధికార పార్టీ నాయకులను సంప్రదించడం జరుగుతుంటుందన్నారు. అందులో భాగంగానే తాము టీడీపీ, వైసీపీ నాయకులను కలిసి న్యాయం చేయాలని కోరామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా న్యాయ అన్యాయాలను విచారించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో అసోషియేషన్ కార్యదర్శి రాజు, జాయింట్ సెక్రటరీ లదీప్, కోశాదికారి ఇస్మాయిల్జబేర్, సభ్యులు జాహీద్, చంద్ర, వీరారెడ్డి, అంజి, కిష్ట, మాధవ, జిలాన్, బాషా, హసీమ్, అనిల్ కుమార్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమం,

# సమస్యల పరిష్కారమే లక్ష్యం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ముస్లీం మైనార్టీల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యమని ముస్లిం మైనార్టీ డెవలెప్మెంట్ అసోషియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సయ్యదాదాపీర్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ముస్లీం మైనార్టీ డెవలెప్మెంట్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇమామ్ ఆదేశాల మేరకు ధర్మవరం లో అసోషియేషన్ కమిటి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, వారి సమస్యల పరిష్కార మార్గమే లక్ష్యంగా పనిచేస్తున్న ముస్లీం మైనార్టీ డెవలెప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. కావున ముస్లిం మైనార్టీ ప్రజలలో సామాజిక స్పృహ కలిగిన సంస్థల్లో స్వచ్చందంగా సేవలు అందించడానికి ఆసక్తిగల యవతకు జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తహీరేర్, ఖాదర్వలీ, జిక్రయా అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీదేవి అవతారంలో

## దర్శనమిచ్చిన శ్రీ మల్లాలమ్మ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో చిత్రావతి నది ఒడ్డున వెలసిన మేదర కుల దైవమైన శ్రీశ్రీశ్రీ మల్లాలమ్మ దేవత నవరాత్రుల్లో ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో ఆదిపరాశక్తి శ్రీ జగన్మాత శ్రీ శ్రీశ్రీ మల్లాలమ్మ దేవత భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే తొమ్మిది రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయాధికారులు తెలిపారు.

### పాలసముద్రం గ్రామంలో

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పాలసముద్రం గ్రామ పంచాయతీలో మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణ ఆధ్వర్యంలో రైతులకు పొలాలు, పంటలు ఏ విధంగా వేసుకోవాలి, ఏ సమయంలో ఏమి ఏమి మందులు వాడాలి అని, అదే విధంగా అన్ని రకాల మందులను ప్రభుత్వం సబ్సిడీ మీద అందిస్తున్నది రైతులు వినియోగించుకోవాలి అని తెలిపారు. అనంతరం రాగిమేకుల పల్లిలో నరసింహులు పొలంలో పంట కోతలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంగప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బోయ సాధికారిక కమిటీ సభ్యులు బెల్లాల చెర్వు చంద్ర, క్లస్టర్ ఇన్చార్జి బి.ఏ.మనోహర్ కె.మూర్తి, కె జయ చంద్ర రెడ్డి, మల్లి పుర్రోళ్ళ ఆదినారాయణ, కాటే పల్లి అంజి, బాలరాజు, శ్రీరాములు(ఎఈఓ) మల్లి కార్జున, రామే నాయక్ (సచివాలయం అగ్రికల్ చైర్ ఆఫీసర్) పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్ గల పద్మావతి దేవి అలంకరణ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆరవ రోజు శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ, భక్తాదుల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు విజయ్ కుమార్ నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించడం విశేషం. అనంతరం అమ్మవారు శ్రీ పద్మావతి దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనం ఇచ్చారు. భక్తాదులకు అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రంగం ఆది, కమిటీ సభ్యులు ఎం లక్ష్మి నరసింహులు, అన్నం మల్లీ, గజేంద్ర, పోలా నారాయణస్వామి, పెద్దకోట్ల, శీన, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఎస్పిని కలిసిన హ్యూమన్ రైట్స్ ఫోరం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హ్యూమన్ రైట్స్ యాంటీ కరెప్షన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు అంగదాల నరసింహమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న సమస్యాత్మ క విషయాలపై చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. శాంతిభద్రతల నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు ఎవరి వారు వంతుగా సహకరించాలని డిఎస్పి తెలిపినట్లు వివరించారు. అదేవిధంగా నియోజకవర్గంలో గంజాయి, ఆన్లైన్ గేమ్లు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు యాదవ్, నాగభూషణ్ రెడ్డి, హనుమంత రెడ్డి, రమేష్ యాదవ్ ఉన్నారు.

## ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షులుగా షంషోద్దీన్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ముస్లిం ఐక్యవేదిక సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షులుగా గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామానికి చెందిన కలిపి షంషోద్దీన్ ను రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ వలి నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ వలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ నూర్ కి అలాగే సంస్థ సభ్యులు అందరికి షంషోద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి శవంకు అంత్యక్రియలు





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై సోమవారం గుర్తు తెలియని వ్యక్తి చనిపోవడం తెలిసిన విషయమే అయితే మంగళవారం పెనుకొండ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో పోస్టుమాస్టర్ నిమిత్తం బరియల్ గ్రౌండ్ నగర పంచాయతీ సిబ్బంది వారిచే బరియల్ చేయించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మురళి కృష్ణ, పోలీసులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా పంచాయతీ ఏవోకు ఘనంగా వీడ్కోలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా పంచాయతీ ఏవో నాగరాజు కు డీ పిఓ కార్యాలయ సిబ్బంది మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. డిపిఓ సమత సీనియర్ అసిస్టెంట్ చాసా వలి, కే మహేష్ ఇతర సిబ్బంది ఏఓ నాగరాజు ను శాలువలు పూలమాలలతో డిపిఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏ ఓ నాగరాజు ఇక్కడినుండి అనంతపురం డిపిఓ కార్యాలయానికి బదిలీపై వెళుతున్న తరుణంలో ఈ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు, పదవీ విరమణలు సహజమని తను విధులు నిర్వర్తించే చోట సక్రమంగా విధులు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకొని తనదైన శైలిలో ముద్ర వేసుకోవాలని, అలా మంచి పేరు తెచ్చుకున్న వారిలో ఏవో నాగరాజు ఒకరిని, ఈ సందర్భంగా ఆయనను , సత్య సాయి జిల్లా పరిధిలోని చిలమత్తూరు, కొత్తచెరువు ,గోరంట్ల, హిందూపురం, పెనుగొండ, పంచాయతీ కార్యాలయాల సిబ్బంది కార్యదర్శులు ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వివిధ పంచాయతీ కార్యదర్శులు, ఆర్డీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ పార్థసారథిని కలిసిన టిడిపి నాయకులు



మడకశిర, మేజర్ న్యూస్ : హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి ని మంగళవారం చందకచర్ల టిడిపి నాయకులు పెనుగొండ లోని పార్థసారథి నివాసం వద్ద ఆయనను మర్యాదపూ ర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి పూలమా లలు వేసి సన్మానించారు. నవరాత్రు ల సందర్భంగా చందకచర్ల గ్రామంలో ప్రసిద్ధి చెందిన గంగమ్మ అమ్మవారి జాతర సందర్భంగా కమిటీ సభ్యులు జాతర మహోత్సవానికి ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ ఆంజనేయులు రాధమ్మ, నరసింహారెడ్డి, కిష్టప్ప,, కృష్ణారెడ్డి, రామకృష్ణప్ప,వెంకటాద్రి పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈవోఆర్డి మనోహర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ లోకా మల్లికార్జున్ రెడ్డి, టైపిస్ట్ రవిచందర్, ఆర్ డబ్ల్యుఎస్ ఏ ఈ జయమ్మ, గత ఐదు సంవత్సరాల నుండి మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇతర మండలాలకు వెళ్లడంతో బదిలీపై వెళ్లిన ఉద్యోగస్తులకు సహ ఉద్యోగులు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ రాము అధ్యక్షతన నిర్వహించి దృశ్యాలువలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం బదిలీ అయిన ఉద్యోగస్తులు విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు రమేష్, రెడ్డి భాస్కర్, ముబారక్, హరీష్, ఎంఈఓ సుబ్బిరెడ్డి, వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి, తదితర అధికారులు, సర్పంచులు ,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసు కునేలా ప్రజలకు తెలపాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ ఈటె రాము ఆధ్య ర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయ డంలో ప్రజా ప్రతినిధుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే కదిరి టు శ్రీకాళహస్తి బస్సు సర్వీసులు ఎన్ పి కుంట మీద వెళ్లేలా చూడాలని సమావే శంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




### గ్రామ సింహాల స్వైరవిహారం..

# భయాందోళనలో గ్రామాల వాసులు

### - జేకేపల్లిలో బాలిక గొంతు కొరికి గాయపరిచిన వీధి కుక్కలు



**అమడగూరు, మేజర్ న్యూస్ :** అడవిలోని క్రూర మృగాలను తలపించేలా గ్రామ సింహాలు జనాలపై విరుచుకుప డుతూ కాటు వేస్తూ గాయపరుస్తున్నాయి. తాజాగా మండలంలోని జవకుల కొత్తపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది.మండలంలోని జవకుల కొత్తపల్లికి గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీనిధిరాయ్ తన ఇంటి ఆవరణలో నిలబడి వుండగా కుక్కలు బాలికపై దాడి చేసి గాయపరి చింది. బాధిత బాలిక శ్రీనిధిరాయ్ తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు తమ కుమార్తె ఇంటి ఆరుబయట వుండగా కుక్కలు ఒక్కసారిగా వచ్చి గాయపరిచా యన్నారు. బాలిక తల్లిదండ్రులు, చుట్టు ప్రక్కల వారు అప్రమత్తమై కుక్కలను నుండి బాలికను కాపాడినట్లు వారు తెలిపారు. బాలిక ముఖంపై, గొంతు వద్ద గాయా లతో ప్రాణాలతో బయట పడిందన్నారు. సంబంధిత అధికారులు కుక్కలను గ్రామాల్లో లేకుండా అదుపు చేసే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సంతాన లక్ష్మీదేవి అలంకరణలో శ్రీ నగరేశ్వరి కన్యకాపరమేశ్వరి దేవి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరో రోజు భక్తులకు సంతాన లక్ష్మి దేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. రాయదుర్గం పట్టణంలోనే కోట ఏరియాలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేకమైన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యుల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ కన్యక పరమేశ్వరి దేవి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగానే శరన్నవ రాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారు రోజుకు ఒక రూపంలో, అలంకరణలో భక్తులకు దర్శనమిస్తుంది. ఈ నేపథ్యంలో రాయదుర్గం పట్టణంలోని అమ్మవారి భక్తులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : ఎంపీపీ

### - పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దసరా పండుగ పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఎంపీడీవోకార్యాలయంలో ముదిగుబ్బ మేజర్ పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 31 మంది పారిశుద్ధ్య కార్మికులకు సొంత నిధులు వెచ్చించి, దుస్తులు, చీరలను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదినారాయణయాదవ్ మాట్లాడుతూ అరకొర వేతనాలతో దుర్భర జీవనం సాగిస్తూ.. తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఆరోగ్యవంతమైన పరిశుభ్రమైన సమాజ నిర్మాణం కొరకు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్య కార్మికులు నిత్యం అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. స్వచ్ఛభారత్ కోసం నిజమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. నిత్యం చెత్తాచెదారాలను, ప్రమాదకర, దుర్గంధ భరిత వ్యర్థాలను అనేక ప్రయాసలు కూర్చి దూరంగా తరలిస్తూ ప్రజల ఆరోగ్యా లనుకాపాడుతున్నారన్నారు. సమాజానికి వారు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా అందరితోపాటు కార్మికులు దసరా పండుగను ఆనందం తో జరుపుకోవాలని ఆలోచనతో తన వంతు సామాజిక బాధ్యతగా పురుష కార్మికులకు షర్టు, ప్యాంటు, మహిళా కార్మికులకు చీరలు అందించడం జరిగిందన్నారు. వారు చేస్తున్న సేవలకు మనం ఎంత సాయం అందించినా తక్కువే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్, ఈఓఆర్డి, దివాకర్, పంచాయతీ సెక్రటరీ మంజుల, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి యాదవ్, ఓబిరెడ్డి ,రాము, రమేష్ నాయుడు, పతి, చంద్ర, అమీర్, అంజన్ రెడ్డి, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పరిగి మేజర్ న్యూస్ :** కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని డాక్టర్ స్వరూప రెడ్డి సూచించారు. మంగళవారం పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే సమీక్షా సమావేశంలో కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి తదనను గుణంగా ప్రజలు వారి వ్యక్తిగత అలవాట్లు, సరైన ఆహారాన్ని, సమయపాలన పాటించే విధంగా ప్రజలను చైతన్య పరచాలని ఆమె ఆశ కార్యకర్తలను సూచించారు. ఆరోగ్య ఆశా కార్యకర్తలు ఎంఎల్ హెచ్ పి ల దయనందిన కార్యక్రమాల భాగంగా వారు గృహాల సందర్శన సమయంలో కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు, బోదకాలు జబ్బుల వ్యాప్తిని నివారణ చర్యలు, రక్త పరీక్షలు చికిత్స విధానాలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆరోగ్య ఆశాల దేనని సూచించారు. అనంతరం అన్ని జాతీయ కార్యక్రమాలపై డాక్టర్ స్వరూప రెడ్డి, డాక్టర్ నవీన సామాజిక ఆరోగ్య అధికారి వన్నప్ప సమీక్షించారు. 100% లక్ష్యాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు వెంకమ్మ రవీంద్ర పార్వతమ్మ ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆశ కార్యకర్త రామాంజనమ్మ సేవలు మరువలేనివి

పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త రామాంజనమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఈ సందర్భం గా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ విధి నిర్వహణలో రామాంజనమ్మ నిక్కచ్చిగా పనిచేసే ప్రజలకు వైద్య సేవలు అందించారని ఆమె సేవలను మరవలేనివని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని కోఆపరేటివ్ సొసైటీల్లో ఎరువుల అమ్మకాలు జరిగేలా చూడాలి

**– జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని కోపరేటివ్ సొసైటీల్లో ఎరువుల అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కోపరేటివ్ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 కోపరేటివ్ సొసైటీలు ఉండగా, అందులో 11 సొసైటీలలో ఎరువుల అమ్మకాలు జరుగుతున్నాయని, మిగిలిన 23 సొసైటీలలో వచ్చే 30 రోజుల్లోగా ఎరువుల వ్యాపారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎం.పి.ఎఫ్.సి (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్) గోడౌన్ లకు సంబంధించి మంజూరైన వాటిలో 52 భవనాలు ఇప్పటికే పూర్తిగా, మరో 50 గోడౌన్ ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని, పూర్తయిన గోడౌన్లను నెల రోజుల్లోపు సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. కోపరేటివ్ సొసైటీలలో రుణాలు తీసుకున్న రైతుల డేటాకు సంబంధించి కంప్యూటరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రోజు పురోగతి ఉండాలని, ఇందుకు సంబంధించిన రోజువారి నివేదికలు అందించాలన్నారు. ఆయా సొసైటీలలో సిబ్బంది ఖాళీల భర్తీ చేసేలా చూడాలని సూచించారు. కేటాయించిన లక్ష్యం ప్రకారం సొసైటీలు పనిచేసేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిఓ అరుణకుమారి, డీపీఓ ప్రభాకర్ రావు, డిసిసిబి సీఈవో సురేఖారాణి, ఫిషరీస్ డిడి శ్రీనివాస నాయక్, డిపిడిఎం తేజస్విని, వ్యవసాయ శాఖ ఏడి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఆవరణంలో మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు..

**– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.. – ఎంపీని సత్కరించిన బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళీధర్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం సుభాష్ రోడ్డు శ్రీకృష్ణదేవరాయ భవన్ అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు సాక్షాత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. చైర్మన్ మురళీధర్ ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంక్ దిన దిన అభివృద్ధి చెందుతుందని, మరింత అభివృద్ధి చెందాలని ఎంపీ ఆకాంక్షించారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ గోల్డ్ భాష, వడ్డే వెంకటాద్రి, పాలకవర్గ సభ్యులు రోళ్ల భాస్కర్, సుంకర రమేష్, జె రామాంజనేయులు, మాగిశెట్టి చంద్రశేఖర్ కృష్ణకుమార్ బావి గడ్డి రమణయ్య బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల సాగు, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన

**– రాకెట్ల, పెద్దకౌకుంట్లలో**

**పొలం పిలుస్తోంది కార్యక్రమం**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతులు పంటల సాగు, సస్య రక్షణ చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే అధిక దిగుబడి పొందేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జి నారాయణ స్వామి, డాక్టర్ కె.సి నటరాజ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని రాకెట్ల, పెద్ద కౌకుంట్ల గ్రామాల్లో వ్యవసాయ అధికారి శుభాకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు కంది, వేరుశనగ, మొక్కజొన్న పంటల సాగు, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం కంది పంట ను పచ్చపురుగు, మరూకా మచ్చల పురుగు ఆశిస్తున్నట్లు తెలిపారు. పురుగు నివారణకు వేపనూనె 5 మి.లీ, క్లోరో పైరీపాస్ 2.5 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు. ఖరీఫ్ సీజన్లో భాగంగా పప్పుశనగ విత్తుకు రైతులు మంచి రకాలైన జె. జి 11, ఎన్ బెగ్ 49, ఎన్ బెగ్ 3, ఎన్ బెగ్ 119 వంటి అధిక దిగుబడి పొందే రకాలను ఎన్నుకోవాలని తెలిపారు. పప్పు శనగ విత్తు ముందు ప్రతి కిలో విత్తనానికి 10 గ్రాముల ట్రై కోడర్మా విరిడి పొడి, 3 గ్రాముల కార్బన్ డిజం తో తో శుద్ధి చేయాలని, దీంతో విత్తనం, నేల ద్వారా వ్యాపించే రోగాలను అరికట్టి అధిక దిగుబడి సాధించే అవకాశం ఉందని గుర్తు చేశారు. పప్పు శనగ కు ఎకరాకు 18 కిలోల యూరియా, 125 కిలోల సింగిల్ సూపర్ పాస్పెట్ వేసుకోవాలన్నారు. వేరు శనగ, మొక్క జొన్న లో తీసుకునే జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో నెట్టెం రామ్మోహన్, శిషీంద్రి, వ్యవసాయ సిబ్బంది రామ్మూర్తి, అంజి పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**యాడికి, మేజర్ న్యూస్ :** మండలం గుండా అక్రమంగా రేషన్ బియ్యంను సరఫరా చేస్తున్న రెండు వాహనాలను మంగళవారం అదుపులోనికి తీసుకున్నట్లు సీఐ ఈరన్న తెలిపారు. ఆటో, 407వాహనం నందు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యమును ఉప తహశీల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐ ఆనంద్ బాబు ఆచారి గ్రామ రెవెన్యూ అధికారి అనిల్ కుమార్ స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నట్లు వాహనాలు పోలీస్ స్టేషన్ నకు తరలించినట్లు వారు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్‌చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# అక్కంపల్లి, రాచానపల్లి పంచాయతీల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి,రాచానుపల్లి గ్రామాలల రైతు సేవా కేంద్రాల పరిధిలో పోలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలల్లో ఏడీఏ యం.రవి, ఏవో జె.శశికళ పాల్గొని రైతులకు వేరుశెనగ, కంది పంటల సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, చీడపీడల నివారణకు ఎలాంటి మందులు వాడాలి పిచికారి చేయాలని అనే అంశాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం పంటల సాగులో రైతులకు కలిగిన సందేహాలను నివృత్తి చేశారు. మట్టి నమూనా పరీక్షల ఫలితాలను వాటి కార్డులను రైతులకు అందచేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ అధికారిణి, హరిత,వెటర్నరీ అసిస్టెంట్,వ్యవసాయ విస్తరణాధికారి మురళీకృష్ణ రైతు సేవ కేంద్రం సహాయకులు శివశంకర్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.



# శౌచాలయం సేవలు పేరుకే ఉచితం

## – వెళ్లి చూస్తే తలుపులకు తాళం – పట్టించుకోని ఆర్టీసీ అధికారులు





బుక్కపట్నం మేజర్ న్యూస్ : ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి సత్యసాయిబాబా దేశ విదేశీ భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. జిల్లా కేంద్రం కావడంతో పుట్టపర్తికి జిల్లా నలుమూలల నుంచి ప్రయాణికులు వివిధ పనుల మీద వచ్చిపోతుంటారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్టాండ్ ఆవరణలో శౌచాలయం ఏర్పాటు చేసి ఒంటేలుకు ఉచితం అని బోర్డు పెట్టారు. ఉచితం కదా అని చూస్తే అక్కడ గేటుకు తాళం వేసి దర్శనమిస్తున్నాయి. ఇంకో వైపు వెళ్తే ప్రయాణికుల వద్ద ముక్కు పిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రయాణికులకు ఉచితం ఉన్న శౌచాలయం మూతపడడంతో చేసేదేం లేక అడిగినంత డబ్బు ఇచ్చి కొందరు వెళ్ళిపోతుంటే మరికొందరు మాత్రం ఇదేమిటని ప్రశ్నిస్తున్నారు. నిర్వహణ ఖర్చులు ఎవరు చూసుకుంటారు అని నిర్వాహకులు డబ్బు కట్టాల్సిందే అంటూ నింపాదిగా సమాధానం ఇస్తున్నారు.

దీంతో చేసేదేం లేక ప్రయాణికులు ఎందుకు అనవసరపు గొడవ అనుకుని డబ్బు ఇచ్చేసి వెళ్లిపోతున్నారు. విషయం తెలిసినా రోడ్డు రవాణా సంస్థ అధికార యంత్రాంగం కూడా పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉచితమున్న శౌచాలయం ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బోరంపల్లిలో అనారోగ్య బాధితుడికి భరోసా



శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో అనారోగ్య బాధితుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ భరోసా కల్పించారు. వివరాల్లోకెళ్తే... కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర గత కొంత కాలంగా లివర్ వ్యాధితో బాధపడుతుండగా మీసేవ బాబు ద్వారా విషయం తెలుసుకొని ఏడాది క్రితం ఆర్థిక సాయం చేశారు. ప్రతి నెల రూ.12వేలు మందులకు ఖర్చు అవుతుందని ప్రతి నెల మందులు ఇప్పించాలని బాధిత కుటుంబ సభ్యులు బద్దే నాయక్ ను కోరగా స్పందించిన ఆయన ప్రతి నెలకు సరిపడే మందులను అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి ఏడాది పాటు అనారోగ్య బాధితుడికి రూ.12వేలు విలువ గల మందులు అందజేస్తున్నారు. నేడు అపోలో ఫార్మసి లో అనారోగ్య బాధితుడికి బోరంపల్లి మీసేవ బాబు చేతుల మీదుగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ అందజేశారు.

## శ్రీ లక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ మల్లాలమ్మ దేవత



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో చిత్రావతి నది ఒడ్డున వెలసిన మేదర కుల దైవమైన శ్రీశ్రీశ్రీ మల్లాలమ్మ దేవత నవరాత్రుల్లో ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు శ్రీ లక్ష్మీదేవి అవతారంలో ఆదిపరాశక్తి శ్రీ జగన్మాత శ్రీ శ్రీశ్రీ మల్లాలమ్మ దేవత భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే తొమ్మిది రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయాధికారులు తెలిపారు.

## విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



తనకల్లు,మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పరాకువాండ్లపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు శోభారాణి మనవడి కేశఖండన విందు కార్యక్రమంలో మంగళవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. మొదటగా ఎమ్మెల్యేకు శోభారాణి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. విందు అనంతరం శోభారాణి మనవరా లు లాస్య ను ఎమ్మెల్యే కందికుంట ఆశీర్వ చనాలు గావించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు కావిడి ప్రవీణ్, కుమార్, శివ, జిల్లా బీసీ నాయ కులు సోంపాలెం నాగభూషణం, వాల్మీకి సంఘం అశోక్, బూత్ కన్వీనర్ నారాయణ స్వామి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు రెసిడెన్షియల్ విధానంలో డిఎస్సీ శిక్షణ

### –జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి కుష్బు కొఠారి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన నిరుద్యోగ యువత కు ఎంపిక కాబడిన శిక్షణ సంస్థల ద్వారా ఎస్సీ,ఎస్టీ స్టడీ సర్కిల్లో రెసిడెన్షియల్ విధానంలో డీఎస్సీ శిక్షణ అందించనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి కుష్బు కొఠారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఎస్సీ ఫలితాల్లో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉద్యోగాలు పొందాలనే సంకల్పంతో రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రంలో 5050 మందికి రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. ఎంపానెల్మెంట్ కోసం ధరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు గత రెండు డిఎస్సీ రిక్రూట్మెంట్లకు కోచింగ్ ఇచ్చి ఉండాలని, గతములో జరిగిన డిఎస్సీ నియామకాలలో కనీసం వందమంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొంది ఉండాలని, మూడు సంవత్సరాలు సరాసరి టర్నోవర్ కనీసం రూ.40 లక్షలు ఉండాలన్నారు. డిఎస్సీ శిక్షణ సంస్థలు ఎంపానల్ చేయూటకు కావాల్సిన వివరాలతో కూడిన ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ డాక్యుమెంట్ నెం.757795ను ఏపీ ఈ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ హెచ్టిటిపీఎస్:// టెండర్.ఏపిప్రొక్యూర్మెంట్.జివోవి.ఇన్ లో ఏపీ ఈ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్ నుండి అక్టోబర్ 7 నుండి డౌన్లౌడ్ చేసుకోవచ్చునని తెలిపారు. శిక్షణా సంస్థలు ఈనెల 21లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు నగరంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న దామోదరం సంజీవయ్య భవన్ (పెన్నార్ భవన్)లో అధికారులను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## సంపదను టిడిపి నేతలకు కట్టబెడుతున్న ముఖ్యమంత్రి

అనంతపురము రూరల్మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఉన్న సంపదను టీడీపీ నేతలకు కట్టబెడుతున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఇసుక దోపిడీ జరుగుతున్నా, మద్యం పాలసీలో ప్రభుత్వానికి ఆదాయం గండిపడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, లోకేష్కు ఇందులో వాటాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోందని, ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారు. సూపర్ సిక్స్తో పాటు ఉచితంగా ఇసుక అందిస్తామని చెప్పారు. నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకు అందిస్తామన్నారు. సంపద సృష్టించి పథకాలు అమలు చేస్తామని ఊదరగొట్టారు. కానీ ఈ రోజు ఏం జరుగుతోందో ప్రజలు ఆలోచించాలని ఆయన తెలిపారు.

## తిమ్మనచెర్ల, కసాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలములోని తిమ్మనచెర్ల మరియు కసాపురం గ్రామముల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ హాజరై మాట్లాడుతూ నూతన వ్యవసాయ పద్ధతులు, వివిధ పంటలలో ఎరువుల యాజమాన్య పద్ధతులు, పంట సాగులో తీసుకోవాల్సిన మెలుకువలు, ప్రకృతి వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు తెలియచేస్తూ తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి, ఎక్కువ నికర ఆదాయం వచ్చేలా వ్యవసాయం చేసుకోవాలని రైతులకు తెలియచేశారు. అలానే మట్టి పరీక్షల యొక్క ఆవశ్యకత మరియు మట్టి నమూనాల ఆధారంగా ఎరువుల వాడకం గురించి తెలియచేశారు. పురుగు మందుల పిచికారీలో భాగంగా డ్రోన్ పిచికారి చేసే విదానము, పని చేసే విధానం, ప్రస్తుత వ్యవసాయంలో డ్రోన్ యొక్క ఆవశ్యకత గురించి, పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని తెలియచేశారు. అనంతరము రైతులకు జాయింట్ కలెక్టర్, తహసీల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారిణి చేతుల మీద మట్టి నమూనా పత్రములు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో వ్యవసాయ శాఖ సిబ్బంది నాగరాజు, రాజ్యలక్ష్మి మరియు గ్రామ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఎంపిడిఓను కలిసిన తెదేపా నాయకులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు తీసుకున్న బి.వి రవి ప్రసాద్ ను తెదేపా నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తెదేపా నాయకులు, యాసాపురం సర్పంచ్ సీతారాములు, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, జగదీష్ చంద్రబోస్, శ్రీధర్ రెడ్డి, తిప్పారెడ్డి, పార్టీ శ్రేణులు ఎంపీడీవో రవి ప్రసాద్ ను కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలోని పంచాయితీల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసిన అనుభవం తనకుందని, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని ఉరవకొండ మండలం అన్ని రకాల అభివృద్ధి చెందేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సలహాలు, సూచనలతో భవిష్యత్తులో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేందుకు తన వంతు బాధ్యతగా విధులు నిర్వహిస్తానని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ విభాగం నాయకులు పెద్ద ముష్టూర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కళ్లకు కనిపిస్తుంటే

# బురద చల్లడం తగదు

**- నగరంలో నాడు - నేడు ద్వారా రూ.15.70 కోట్లతో పాఠశాలల అభివృద్ధి**

**- నగరంలో తాగునీటి సమస్య తీర్చిన ఘనత అనంతదే - నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారంలో ఉండి కూడా ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడుతున్నారని ఏదైనా తెలుసుకొని మాట్లాడాలని ఇప్పటికీ ప్రతి విషయంలోనూ వైసీపీ నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా ఆయన వాస్త వాలు తెలుసుకుని మాట్లాడాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,నరసింహులు,కమల్ భూషణ్,వైసీపీ నాయకులు చింతకుంట మధు లతో కలసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా నగరంలోని హమాలీ కాలనీలో పర్యటించి కాలనీ లోని అంబేద్కర్ పాఠశాలను అభివృద్ధి చేయకుండా వైసిపి నేతలు దోచుకున్నారని ఆరోపించారని,వాస్తవానికి హమాలీ కాలనీ లోని అంబేద్కర్ పాఠశాలకు నాడు నేడు కార్యక్రమంలో భాగంగా రూ.30 లక్షల నిధులు విడుదల కాగా,60 శాతం పనులు పూర్తి అయ్యాయని నిధులు అంతా హెచ్ ఎం ద్వారా స్కూలు కమిటీ పనులు చేస్తుందని వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సమంజసం కాదన్నారు. అదే విధంగా ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో పాఠశాలల పరిస్థితిని చూసి అదికారం లోకి రాగానే నాడు నేడు కార్యక్రమం చేపట్టారన్నారు.2014 నుండి 2019 వరకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఉన్న పాఠశాలల స్థితి 2019 నుండి 2024 వరకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మారిన పాఠశాలల స్థితి తెలియచేసేందుకే నాడు నేడు కార్యక్రమం చేపట్టారన్నారు. అనంతపురం అర్బన్ లో వైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషితో అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సహకారంతో మొదటి విడత నాడు నేడు కార్యక్రమంలో 18 పాఠశాలలకు రూ.5.20 కోట్ల నిధులు,2వ విడతలో 33 పాఠశాలలకు రూ.10.50 కోట్లు మంజూరు చేసి 84 శాతం పైగా ఖర్చు చేసి మౌలిక సదుపాయాల పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, తల్లిదండ్రులు సూచనలతోనే




ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టడం జరిగిందన్నారు.మీరు నివాసం ఉన్న ప్రాంతానికి దగ్గరలో ఉన్న మారుతి నగర్ లోని ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాల నాడు నేడు కార్యక్రమంలోఎలా అభిరుద్ధి చెందిందో మీపార్టీ నేతలను అడిగి తెలుసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు మేయర్ వసీం సూచించారు. అదే విధంగా నగరంలో నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెపుతున్నారని నగరంలో నీటి సమస్య ఎక్కడా లేదని నగర ప్రజలను అడిగితే చెపుతున్నారన్నారు.గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అప్పటి ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి రాబోవు 40 ఏళ్లకు ఎంత జనాభా అవుతుందో ఆమేరకు పిఏబిఆర్ నుంచి అనంతపురం నగరానికి నీటి కేటాయింపులు చేశారన్నారు. ప్రత్యేక పైప్ లైన్ తీసుకువచ్చి నగరంలో నీటి సమస్య లేకుండా చేశారని,చిన్న చిన్న సమస్యలు వస్తే తప్పా నగరంలో నీటి సరఫరాకు ఇబ్బందులు ఉండవన్నారు.అదే విధంగా వైసీపీ పాలనలో 100 అడుగుల సిమెంట్ రోడ్లు కూడా వేయలేదని ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని, వైసీపీ పాలనలో 1045 కోట్లతో జరిగిన అభిరుద్ధి నగర ప్రజలకు తెలుసునని,100 రోజుల మీ పాలనలో ఆగిన అభిరుద్ది పనులు ప్రారంభిస్తే చాలన్నారు..నగరం గురించి,నగరంలో సమస్యలు గురించి,వైసీపీ పాలనలో జరిగిన అభిరుద్ధి గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అవగాహన పెంచుకుని మాట్లాడితే బాగుంటుందని సూచించారు.మీ ప్రభుత్వం లో మంచి చేస్తే సహకరిస్తామని,పదే పదే వైసీపీ నేతలపై అసత్య ఆరోపణలు చేస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఉరవకొండలో 108 సిబ్బంది ద్విచక్ర వాహనం చోరి

**- పట్టించుకోని అధికారులు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ ఉరవకొండలో డ్యూటీలో ఉన్న 108 సిబ్బంది ద్విచక్ర వాహనం అపహరించబడినది అందుకు గల కారణాలు సెక్యూరిటీ తన విధులు సక్రిగా నిర్వహించకపోవడం హాస్పిటల్లో సీసీ కెమెరాలు లేకపోవడం కనీసం లైట్లు కూడా లేని వైనం ఇవన్నీ తెలిసినా కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న మెడికల్ ఆఫీసర్ వివరాలకు వెళితే సుంకన్న అనే 108 ఈఎంటి తన విధులనిమిత్తం 06-10-2024 నాడు నైట్ డ్యూటీ కి తన ap02cb7506 పుల్సార్ బైక్ లో ఉరవకొండ గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి హాస్పిటల్ కారిడర్ లో మాములు గా బైక్ పార్కింగ్ చేసే స్థానం లో సాయంత్రం 7:00 సమయం లో బైక్ ను సైడ్ లాక్ వేసి మరి ఉంచాడు తన విధులలో భాగంగా కేసు రావటం చే అనంతపురం కి రావటం జరిగింది తిరిగి మరుసటి రోజు ఉదయం తన డ్యూటీని ముగించుకొని ఇంటికి వెళదామని వెళ్లి బైకు ని పార్కింగ్ చేసిన ప్రదేశంలో చూడగా అక్కడ బండి కనిపించకపోవడం చే హాస్పిటల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతుకగా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో మెడికల్ ఆఫీసర్ గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఆ తరువాత ఉరవకొండ పోలీస్ స్టేషన్లో సిఐకి కూడా కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

దుండగులు రాత్రి రెండు గంటల సమయంలో హాస్పిటల్లోకి వచ్చి దాదాపు రెండు గంటల పాటు కష్టపడి బండిని దొంగలించడం జరిగింది ఇలా జరిగిందని ఒక సీసీ కెమెరా లో రికార్డు అయినట్లు సమాచారం ఇంత జరుగుతున్న కూడా పట్టించుకోకపోవడం విశేషం ఒక హాస్పిటల్స్ సిబ్బంది వస్తువుకే భద్రత లేనప్పుడు మిగతా పేషెంట్లు మరియు ఇతర ప్రజలు వాళ్లకి వాళ్ల వస్తువులకి ఎలా ఎటువంటి




భద్రత ఉంటుందో ఆలోచించాల్సి వస్తుంది గతంలో కూడా చాలాసార్లు నైట్ డ్యూటీలో హాస్పిటల్ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది ఇంత జరుగుతున్నా కూడా మెడికల్ ఆఫీసర్ పట్టించుకోకపోవడం తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయి కావున ఇకమీదట ఇలాంటివి జరగకుండా ఉండేందుకు ఆసుపటల్ ఆవరణము నందు లైట్లు గాని సీసీ కెమెరాలు గాని ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాము అదేవిధంగా ఈ యొక్క నైటు సెక్యూరిటీ గార్డు తమ విధులకు ఎటువంటి యూనిఫామ్ లేకుండా కార్యచరణ కొనసాగిస్తున్నాడు ఇతనిపై గతంలో చాలా కంప్లైంట్ లు ఉన్నా కూడా పట్టించుకోని అధికారులు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి సెక్యూరిటీ గా వివిధ లను సరైన సైలిలో పనిచేపిస్తారని భావిస్తున్నాము.

## అనాథ శవానికి అంత్యక్రియలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడలోని ఆర్టీసీ బస్టాండులో గత కొన్ని సంవత్సరాలుగా జీవ నం సాగిస్తూ.. సోమవారం రాత్రి లక్ష్మమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. బంధువుల లేకపోవడం చేత పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ సర్పంచ్ రమావత్ భారతి, పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల చొరవతో అనాథ శవాన్ని ఆర్టీసీ బస్టాండ్ నుంచి తరలించి స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. దీంతో పారిశుద్ధి కార్మికులను పంచాయతీ అధికారులను గ్రామస్తుల అభినందించారు.



## బస్టాండ్ పరిసరాలలో అపరిశుభ్రత తొలగింపు.. గుంతలు పూడ్చివేత

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం, రోడ్లకు ఇరువైపులా ముళ్ళ కంపలు రోడ్డుపై గుం తలు ఏర్పడడం తో సర్పంచ్ భారతి ఆధ్వర్యం లో మంగళవారం అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అపరిశుభ్రత తొలగిం చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్ళ కంపలు రోడ్డు పైన ఉన్న గుంతలను జెసిబి ద్వారా పూడ్చి వేయించారు. ముళ్ళ కంపలను తొలగించి, అపరిశుభ్రత ప్రాంతాలను శుభ్రపరచడంతో ఆ ప్రాంతవాసులు అధికారులకు, సర్పంచుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, నాయకులు చెన్నారెడ్డి, శివారెడ్డి, పూల రామయ్య తదితరులు ఉన్నారు.



## కదిరిలో సమత స్వచ్ఛంద సంస్థ కార్యాలయం ఏర్పాటు

కదిరి, మేజర్ న్యూస్: పెనుగొండకు చెందిన సమత స్వచ్ఛంద సంస్థ ప్రజల కోసమే సేవా కార్యక్రమాల కోసం సత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాలలో తమ కార్య క్రమాలను చేపట్టడా నికి పట్టణంలోని అడపాల వీధిలో కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా సమత స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడు తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్.. యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ సంస్థల సహకారంతో బాలల సమస్యలను పరిష్కరించి బాలల హక్కులను కాపాడే ఉద్దేశంతో అన్నమయ్య, సత్యసాయి జిల్లాల లో కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రోగ్రాంలో భాగంగా రెండు జిల్లాలలో ప్రభుత్వ అధికారుల సమన్వ యంతో బాల్య వివాహాలు బాలల అక్రమ రవాణా బాల కార్మికులు, బాలలపై అత్యాచారాలు, ఈ సమస్యలపై అన్ని స్థాయిలలో అవగా హన కల్పించడం, ఈ సమస్యల నుండి అధికారుల సమన్వయంతో బాలలను రక్షించడం ప్రధాన ధ్యేయంగా పనిచే యడం జరుగుతున్న దన్నారు. ప్రభుత్వ అధికారుల సమన్వయంతో గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో బాల్య వివాహ నిరోధక కమిటీలను ఏర్పాటు చేసి తద్వారా సత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాలను బాల్య వివాహరహిత జిల్లాలుగా చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతున్న దన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ వెంకటే శ్వర్లు, సంస్థ సిబ్బంది ఉమాశంకర్ రెడ్డి, బాబ్జాన్, మౌనిక, శోభ, అమృత, అనిల్ పాల్గొన్నారు.




## చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లక్ష్మీదేవి అనే వృద్ధురాలు మంగళవారం ఉదయం మృతి చెందింది. నగరంలోని జేఎన్టీయూ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రుద్రంపేటకు చెందిన లక్ష్మీదేవి అనే వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అటు నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు.



# రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గాదేవి

హిందూపురం మేజర్ న్యూస్: ప్రపంచ ప్రసిద్ధి చెందిన పురాతన ఆలయం, శిల్పకళానిధి, తైల వర్ణ చిత్రాల భాండాగారం లేపాక్షి మండలంలోని శ్రీ దుర్గా పాపనాశశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి పురస్కరించుకొని శరన్నవ రాత్రులలో భాగంగా ఆరవ రోజైనా మంగళ వారం దుర్గా దేవి అమ్మ వారు రాజరాజేశ్వరి దేవి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉదయం నుండి వేదమంత్రాలతో అభిషేకార్చ నలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, వివిధ రకాల పరిమళ పుష్పాలతో అమ్మవారికి రాజరాజేశ్వరి దేవి గా అలంకరించి భక్తులకు అమ్మవారి దర్శనాభాగ్యాన్ని కలిగించారు. దేశ విదేశాల నుండి వివిధ ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనార్థం తరలివచ్చిన భక్తాదులు అమ్మ వారిని కనువింపుగా దర్శించుకుని అనంతరం ఆలయ చైర్మన్ కరణం రమానందన్ ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను స్వీకరించి సందర్శకులు భక్తులు అమ్మ వారి కృపకు



పాత్రులయ్యారు. అన్న సమర్పణ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ దగ్గర ఉండి ఆయన మిత్రమండలి సభ్యులు సహకారం తో భక్తులకు అనుకూలంగా ప్రసాదాలు, త్రాగునీరు అందచేయడం జరిగింది. లేపాక్షి ఆలయ ఘనతను పెంచే విధంగా , అమ్మవారి పూజా కార్యక్రమాలు వైభవంగా సజావుగా నిర్వహిస్తూ సందర్శకులకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం ఆలయ అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పాటుపడుతున్న రామానందన్ ను ఆలయ అధికారులు గ్రామ పెద్దలు సందర్శకులు భక్తులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి పూజకు సహకరించిన లేపాక్షి గ్రామవాసి తలారి రామకృష్ణ వారి కుటుంబ సభ్యులు, దేవాదాయ శాఖ ఆలయ నిర్వహణ అధికారి నరసింహామూర్తి , రమానందన్ మిత్రబృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి దృష్టికి చిన్నకోట్ల గ్రామ సమస్యలు - ఎంపీపీ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్నకోట్ల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి, గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పనులు చేపట్టడానికి అధికారులతో కలిసి నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్తానని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మంగళవారం ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ప్రజల కోరిక మేరకు చిన్నకోట్ల గ్రామంలో పర్యటించారు. గ్రామంలో తాగునీటి సౌకర్యం లేదని, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి ప్రజలు రోగాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో మురుగునీటి



సౌకర్యం లేకపోవడంతో వీధులలో వర్షపు నీరు మురుగు నీరు చేరి దుర్గంధ భరితంగా మారిపోయిందని రాకపోవకులకు తీవ్ర ఇబ్బందులుగా ఉన్నాయని గ్రామస్తులు ఎంపీపీ దృష్టికి తెచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తన వంతు సాయం అందిస్తానని ఎంపీపీ వారికి తెలిపారు.

# సాగులో ఉన్న భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.. న్యాయం చేయండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గత పది సంవత్సరాలుగా సాగులో ఉంటున్న భూమిని ఆక్రమించుకు నేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని,న్యాయం చేయాలని రాప్తాడు మండలం మారూరు గ్రామానికి చెందిన మాదిగ తిరుపాలు, విజిలెన్స్ కమిటీ నెంబర్ పెద్ద పుల్లయ, నారాయణస్వామి ,నల్లప్పలు మండల తహశీల్దార్‌కు మంగళ వారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాదిగ తిరుపాలు మాట్లాడుతూ మారూరు గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 1050 -1 సీలో 0.54 సెంటు భూమి,1050-2 ఇ2 లో 2.39 సెంట్లు భూమి ఉందని, ఇందులో తాను 2.93 సెంట్లు భూమిని 2014లో మంగళ సురేష్ అనే వ్యక్తితో కొనుగోలు చేశానని, అప్పటి నుంచి ఇప్పటి వరకు తానే సాగులో ఉన్నానని తెలిపారు. ఈనెల 4న మరూరు గ్రామానికి చెందిన చీర్ల వెంకట్రాముడు,కొండారెడ్డి ,శ్రీరామ్ రెడ్డి దౌర్జన్యంగా మా భూమిలోకి వచ్చి పట్టా భూమి అని తెలిసి కూడా దారి లేకపోయినా దౌర్జన్యంగా జెసిబి పెట్టి దాదాపుగా 75 సెంట్ల భూమిని చదునుచేసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు.రాప్తాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశామని, వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని, నాకు న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని ం తెలిపారు.

# మహాలక్ష్మి దేవి అలంకారంలో శ్రీ విజయ చౌడేశ్వరి దేవి

తాడిపత్రి మేజర్ న్యూస్ : పట్టణం లోని ఎల్లనూరు రోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విజయ చౌడేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో 6వ రోజైన నిజ ఆశ్వయుజ సుద్ధ షష్ఠి మంగళవారం నాడు కనకదుర్గమ్మ శ్రీమహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ రోజు అమ్మవారిని లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, లక్ష్మీ అష్టకంతో భక్తులు పూజిస్తే .. విశేష ఫలితాలు ఉంటాయని శాస్త్ర పండితులు చెబుతుంటారు. ఓం శ్రీ మహాలక్ష్మీ దేవియే నమః అని మంత్రం చదివినా చాలు అమ్మవారు అనుగ్రహిస్తారని భక్తుల నమ్మకం అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి సభ్యులు,ఆలయ పూజారులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవి అలంకరణలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారు

అమడుగూరు,మేజర్ న్యూస్: మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆరవ రోజు మంగళవారం లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తమ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు కొంగు బంగారమై విరాజుల్లె శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాటు, దీపారాధన గావించి భక్తులకు శ్రీ చౌడేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# పాలస్తీనాపై ఇజ్రాయెల్ చేస్తున్న అమానుష దాడులను ఖండిస్తూ నిరసన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారత కమ్యునిస్టు పార్టీ , మైనారిటీ వింగ్ ఆల్ ఇండియా తజీం ఏ ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో , ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, అడ్వకేట్ వడ్డే శ్రీనివాసులు తదితరులు మంగళవారం స్థానిక సప్తగిరి సర్కిల్ లోని ఈద్గా మసీదు వద్ద ఇజ్రాయెల్ పై నిరసన కార్యక్రమం చేపట్టారు .. ఈ కార్యక్రమం లో ఇన్సాఫ్ నగర ప్రధాన కార్యదర్శి సూఫీ ఖాజా హుస్సేన్ , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ అమెరికా, ఐరోపా దేశాల సహకారంతో ఇజ్రాయెల్ పాలస్తీనా పై చేస్తున్న అమానుష దాడులను , తక్షణమే ఆపాలని కోరారు,.. మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు కూడా ఇజ్రాయెల్ ను సపోర్ట్ చేయటం చాలా దురదృష్టకరం అని పేర్కొన్నారు ,.ప్రపంచ దేశాలన్నీ ఎప్పటికైనా శాంతి నెలకొల్పటమే లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగి ప్రపంచ శాంతి నెలకొల్పాలని చెప్పారు ..హమాస్ చేసిన ప్రతి దాడి కి జవాబుగా ఇజ్రాయెల్ , అమాయక పాలస్తీనా ప్రజల పై దాడి చేయటం సబబు కాదు , యుద్ధ పాలసీలను తుంగలోకి తొక్కి హాస్పిటల్ల మీద , పాఠశాలల మీద దాడి చేయటం అమానుషమని పేర్కొన్నారు . దాదాపు సంవత్సరం నుండి ఇజ్రాయెల్, పాలస్తీనా దేశం మీద నిర్దాక్షిణ్యంగా దాడి చేస్తూనే ఉంది ..ఇప్పటికైనా ప్రపంచ దేశాలు కలగ చేసుకుని ఈ యుద్ధాన్ని ఆపాలని లేక పోతే ప్రపంచంలో శాంతి లేకుండా పోతుంది అని తెలిపారు ... ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా నాయకులు అల్లి పిరా, అధ్యక్షులు చాంద్ బాషా, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఉమా మహేష్ , ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు శ్రీనివాసులు ,హాజి వలి, ఖాజా మొహిద్దీన్, మదార్ వలి పాల్గొన్నారు.

# బాధిత మహిళకు ఆర్థిక సహాయం

హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండలం చోళ సముద్రం గ్రామంలో జన్మించి హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ కంపెనీలు నిర్వహిస్తున్న లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ జన్మించిన ప్రదేశం యొక్క రుణం తీర్చుకోవాలని దృఢ సంకల్పంతో గత రెండు సంవత్సరాలుగా లేపాక్షి మండల వ్యాప్తంగా అనేక దేవాలయాల, పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారు. నిరుపేదలకు, విద్యార్థులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామ పంచాయతీ లో గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాలకు గొల్ల లక్ష్మమ్మ నివాసం ఉన్న ఇల్లు పైకప్పు కుప్పకులడంతో గ్రామస్తులు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆయన స్వయంగా కోడిపల్లి గ్రామానికి వెళ్లి గొల్ల లక్ష్మమ్మ కు ఆర్థికంగా భరోసాగా తనవంతుగా రూ .10,000/- అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు లక్ష్మమ్మ, గ్రామ పెద్దలు, నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కోడిపల్లి గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నాగరాజు, డీలర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ గంగాధర్, గ్రామస్తులు, రమానందన్ మిత్రమండలి సభ్యులు చిన్నకృష్ణ, భరత్, అనిల్, సురేంద్ర పాల్గొన్నారు.



# హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామాంజిని సన్మానించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు ..

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయుడు రామాంజనేయులు ని మంగళవారం హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ ఫోరం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టుల కృషి చాలా అభినందనీయం అని వారు కొనియాడారు. అదేవిధంగా రామాంజనేయులు అనేక సంవత్సరాలుగా హిందూపురం లో జర్నలిస్టుగా పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేసి సమస్యల పరిష్కారం దిశగా దిగ్విజయంగా పయనిస్తున్న ఆయనను సీనియర్ జర్నలిస్టులు అంతా ఏకధాటిగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం అన్నది అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ మీరు నాపై చూపించిన అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి అన్నది అందరి సహకారంతో నిర్వహిస్తున్నానని, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో యాంటీ కరప్షన్ పెనుగొండ సబ్ డివిజన్ సభ్యులు నరసింహామూర్తి, నాగభూషణ్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్,హనుమంత్ రెడ్డి, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.



# ఏపీ రైతుల సమస్యలపై ఢిల్లీలో గళమెత్తిన సోమశేఖర్ రెడ్డి

**– హర్షం వ్యక్తం చేసిన పలు ప్రజా సంఘాల నాయకులు**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) ఆధ్వర్యంలో విజయ్ ఘాట్ న్యూ ఢిల్లీలో జరిగిన సభలో దేశ మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రికి పుష్పాంజలి సమర్పించి రైతుల శ్రేయస్సు కొరకు తీసుకున్న కొన్ని నిర్ణయాలు వచ్చే నెల 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ నందు భారతదేశ నలమూలన నుండి లక్ష మంది రైతులతో భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం జరిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుల తరుపున సమస్యలపై ఢిల్లీలో భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దాళవాటం సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. దేశ రైతుల శ్రేయస్సు కొరకు ముఖ్య డిమాండ్లు సి2 ప్లస్ 50శాతం ఎంఎస్‌పితో దేశంలో పండించే అన్ని పంటలను కొనుగోలుకు చేసేలా చట్టం కోసం పోరాటం చేయడం, దేశం మొత్తం రైతుల సంపూర్ణ రుణమాఫీ, సన్నకారుచిన్నకారు రైతులకు 0% వడ్డీ రుణం ఇవ్వాలన్నారు. వ్యవసాయంలో ఉపయోగించే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, డీజల్ల పై మరియు వ్యవసాయ ఎంత్రాల పరికరాలపై సబ్సిడీ పెంచాలి, విత్తనాలు పురుగు మందులు ఎరువుల నకిలీల తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి కఠిన చట్టాలను చేయాలని, కౌలు రైతులకు బ్యాంకు రుణాలతో పాటు అన్ని హక్కులు కల్పించాలన్నారు. దేశంలోని అన్ని ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థలలో అందరికీ ఉచితంగా ట్రీట్మెంట్ మరియు కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా విద్య అందుబాటులో తీసుకొని రావాలి. వృద్ధాప్య పింఛన్లు దేశవ్యాప్తంగా నెలకు రూ.6000ల చొప్పున అందరికి అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం డిమాండ్లు ఒప్పుకునే దాక పోరాటం చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా హిందూపురం వాసి జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కుల కోసం ఢిల్లీలో గళం ఎత్తి రైతుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న సోమశేఖర్ రెడ్డిని అభినందిస్తూ హిందూపురం ప్రజా సంఘాలు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ రైతు సంఘం నాయకులు రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు సామాజిక సేవకులు హర్షం వ్యక్తం చేశారు.

# చౌళూరు రామకృష్ణారెడ్డి రెండవ వర్ధంతి..



**హిందూపురం మేజర్ న్యూస్:** రూరల్ మండలం చౌళూరు గ్రామంలో మంగళవారం వైసిపి మాజీ సమన్వయకర్త చౌలూరు రామకృష్ణారెడ్డి రెండవ వర్ధంతి వేడుకలు వందలాదిమంది అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం ప్రజలు హాజరై ఘననివాళిలు అర్పించరు. మొదటిగా చౌళూరు రామక్రిష్ణ రెడ్డి కుటుంబ సభ్యులు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ కి వీరాభిమాని, ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డికి వీర విధేయుడుగా ఉంటూ వైసిపి బలోపేతం కోసం ఎంతగానో కృషిచేసిన రామకృష్ణారెడ్డి మన ముందు లేకున్నప్పటికీ ఆయన సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు స్థిరస్థాయిగా ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌళూరు రామక్రిష్ణ రెడ్డి కుటుంబ సభ్యులు నారాయణమ్మ,మధుమతి రెడ్డి,జ్యోత్స్న,తషన్ రెడ్డి, నాయకులు ఎంపీపీ రత్నమ్మ,లేపాక్షి వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, ఎంపీటీసీ కృష్ణవేణి, రామక్రిష్ణ రెడ్డి,సర్పంచ్ నంజప్ప, ఎక్స్ సర్పంచ్ రాజు, తిమ్మా రెడ్డి, రంగనాథ్, సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, సుబ్బి రెడ్డి,బాబు రెడ్డి, ఈరంపల్లి సుధాకర్ రెడ్డి,అనిల్ రెడ్డి, అజయ్ రెడ్డి, తిమ్మి రెడ్డి, సుధాకర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, మజీద్,కొల్లప్ప, చిలమత్తూరు సూర్యనారాయణ, రామక్రిష్ణ రెడ్డి,రవి రెడ్డి,చంద్ర, రాజు, మంజు, అశ్వర్థప్ప,గంగాధరప్ప, ప్రకాష్, ఆనంద్,రాజేష్, సురేష్,సునీల్, లక్ష్మీనారాయణ వాసు,విజి,ప్రసన్న, చౌళూరు గ్రామప్రజలు, యువకులు, రామకృష్ణారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉచిత డీఎస్సీ శిక్షణకు

# దరఖాస్తు చేసుకోండి..

**– ఎస్.డబ్ల్యూఓ శివరంగ ప్రసాద్**

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన నిరుపేద నిరుద్యోగులు డి.ఎస్సీ పరీక్షకు సన్నద్ధము అవుచున్నవారికి ఆర్థికముగా మరియు నైతికముగా చేయూతను అందించాలన్న సదుద్దేశముతో మరియు వారు డి.ఎస్సీ పరీక్షలో సత్ఫలితాలు సాధించాలని దృఢసంకల్పంతో సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖల ద్వారా 5050 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో డీఎస్సీ శిక్షణ ఇచ్చుటకు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమము మరియు సాధికారత అధికారి శివరంగ ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ శిక్షణ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన శిక్షణ సంస్థల యందు మరియు సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్స్ నందు నిర్వహించబడుతుందనీ పేర్కొన్నారు. ఎంపానెల్మెంట్ కోసం దరఖాస్తు చేసుకునే శిక్షణా సంస్థలు గత రెండు డీఎస్సీ రిక్రూట్మెంట్లకు కోచింగ్ ఇచ్చి ఉండాలి. గతములో జరిగిన డీఎస్సీ నియామకాలలో కనీసం వందమంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొంది ఉండాలి మరియు మూడు సంవత్సరముల సరాసరి టర్నోవర్ కనీసం 40 లక్షల రూపాయలు ఉండాలన్నారు. డీఎస్సీ శిక్షణ సంస్థలు ఎంపానల్ చేయుటకు కావలసిన వివరాలతో కూడిన ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ డాక్యుమెంట్ నెంబర్ 757795 ను ఏపీ ఈ హెచ్‌టిటిపిఎస్:// టిఇఎన్‌డిఇఆర్.ఎపి ఇపిఆర్‌ఓసియుఆర్ ఇఎంఇఎన్‌టి.జిఓవి.ఐఎన్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 21.10.2024. కావున ఆసక్తి గల శిక్షణా సంస్థలు వెంటనే దరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరుతూ మరిన్ని వివరములకు పుట్టపర్తి పట్టణములోని ధీన జనోధరణ బిల్డింగ్స్ బ్లాక్ నెం.5 నందు గల షెడ్యూల్డ్ కులముల సంక్షేమము మరియు సాధికారత అధికారి వారి కార్యాలయమును సంప్రదించవచ్చు అని తెలిపారు.

# సుబ్రహ్మణ్య స్వామి అలంకరణలో అమ్మవారు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా దసరా మంగళ వారం స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో కన్యకా పరమేశ్వరి అమ్మ వారు సుబ్రహ్మణ్య స్వామి దివ్యాలంక రణలతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు హెూమాలు అభిషేకాలు నిర్వహిం చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శివ పార్వతుల తనయుడైన సుబ్రహ్మణ్యం స్వామి అజ్ఞానాంధకారాలను తొలగించే జ్ఞాన జ్యోతిగా, సంతాన ప్రాప్తి అందించే దేవతగా ప్రజలు కొలవడం జరుగుతోందనిఅర్చకులు తెలిపారు.



# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో మార్కెట్ పక్కన నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి కుటాల నారాయణ వారి కుమారుడు ప్రకాష్ యు.ఎస్.ఎ రూ.2,01,116ల విరాళం కుటుంబంతో కలిసి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు కుటాల నారాయణ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము, డైరెక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# పౌరసరఫరాల కేంద్రం తనిఖీ చేసిన కౌన్సిలర్



తాడిపత్రి మేజర్ న్యూస్ : పట్టణంలోని 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో పౌర సరఫరాల కేంద్రాన్ని తనిఖీ మంగళవారం కౌన్సిలర్ మల్లికార్జున తనిఖీ చేశారు. ప్రజలకు పంపిణీ చేసే నిత్యవసర సరుకులు విషయంలో తూనికలు సక్రమంగా ఉండాలని మరియు ప్రజలకు అందవలసిన కంది బెడలు, జొన్నలు, చక్కెర, కచ్చితంగా అందించాలని డీలర్ కు సూచించారు. అనంతరం అండర్ డ్రైనేజీ ఛాంబర్ పైమూత పాడైపోవడంతో సంబంధిత అధికారికి తెలియజేసి నూతన అండర్ డ్రైనేజీ ఛాంబర్ మూత ఏర్పాటు చేశారు. వార్డులో దోమల నివారణకు చర్యలు తీసుకున్నారు. వార్డులోని నీళ్లు నిలువ ఉన్నచోట దోమల అరువాను నివారించుటకు ఓపెన్ డ్రైన్లో ఆయిల్ వేపియడం జరిగినది.

# ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని ఎర్రకోట కాలనీ ప్రాంతంలో మంగళవారం సత్యసాయి జిల్లా ఆర్సిపి సాయి సమావేశాన్ని నాగన్న అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఆలం, ప్రతిభ హాజర య్యారు. జిల్లాలో రైతాంగ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సుదీర్ఘంగా చర్చించారు. వీటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమల స్థాపించాలని ఆ విధంగా కార్యచరణ రూపొందించుకొని ముందుకు సాగుదాం అని ప్రభుత్వం దృష్టికి ప్రజా ప్రతినిధుల తీసుకెళ్దామని పేర్కొన్నారు. అనంతరం సత్యసాయి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శిగా నాగన్న, కమిటీ సభ్యులుగా సుగుణమ్మ, అరుణ్ కుమార్, శేఖర్, అంజన్నమ్మ, రియాజ్, మహమ్మద్, కుమార్, మల్లికార్జున, గంగన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సతీష్ తెలిపారు.

# రాజరాజేశ్వరి రూపంలో కన్యకా పరమేశ్వరీ అమ్మవారు



తనకల్లు ,మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక కన్యకా పరమేశ్వరీ దేవాలయం నందు రాజరాజేశ్వరి రూపంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు భక్తాదులు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మవ్వ



గార్లదిన్నె మేజర్ న్యూస్ :గుంతకల్ జి. కొట్టాల గ్రామంలోని ముత్యాలమ్మపేటలో కొలువుదీరిన ముత్యాలమ్మవ్వ అమ్మవారి ఆలయంలో మంగళవారం అమ్మవా రిని భక్తులు ప్రత్యేకంగా పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పరిసరాలు కూడా పూలతో అలంకరించడం తో చూపరులను కనువిందు చేసింది. భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రధానపూజారి ముత్యాల గంగరాజు స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి మంగళ హారతి, నైవేద్యం పూజలు నిర్వహించారు.

# డిసిసి ప్రెసిడెంట్ ఇనాయతుల్లాకు సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు యం.ఎచ్ ఇనాయతుల్లా డిసిసి అధ్యక్షులుగా పార్టీ పగ్గాలు చేపట్టిన సందర్భంలో జిల్లా నలుమూల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హిందూపురం పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన సన్మానం చేశారు. ఇటీవల ఈయన నూతనంగా డిసిసి ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా ధర్మవరం, కదిరి, నల్లమాడ నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు సంయుక్తంగా డిసిసి అధ్యక్షులకు దుశ్యాలవ లతో పుష్ప గుచ్చాలు అందించి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఇనాయతుల్లాను తమ ప్రాంతాలకు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఇందుకు సానకూలంగా స్పందించిన ఇనాయతుల్లా అతి తొందరలోనే తమ తమ ప్రాంతాలకు విచ్చేసి కార్యకర్తలకు, నాయకులకు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం పరచి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం గుత్తి రోడ్డు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో చౌడేశ్వరి దేవి భక్తులకు సాక్షాత్కరించారు. ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు. పెద్ద సంఖ్యలో హాజరై భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అమ్మవారి నగదు అలంకరణ హారం వేలంపాట..

### – 20వేల రూపాయలకు దక్కించుకున్న బ్యాంకు పాలకవర్గ సభ్యులు జంగటి శెట్టి రామాంజనేయులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవ లో భాగంగా ఆరవ రోజు మంగళవారం శ్రీ మహాలక్ష్మి రూపంలో అమ్మవారు అలంకరణలో వేసిన నగదు హారాన్ని వేలంపాట వేశారు. ఈ వేలం పాటలో 20వేల రూపాయలకు అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యుడు జంగటి శెట్టి.రామాంజనేయులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించాలి

### – ఏపీ వైఎస్ఆర్ టిఏ డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రస్తుతం పెరిగిన ధరలతో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇబ్బందులను అధిగమించడానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ అనంతపురం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గతంలో 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 2019 న జులై నెలలో 27 శాతం ప్రకటించడం జరిగింది.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాస్తున్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు జులై నెలలో ఐఆర్ ప్రకటించలేదు. కావున ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. వెంటనే ఐ ఆర్ ప్రకటించి,12పిఆర్సి కమిషన్ వేసి, ఉపాధ్యాయులకు రావలసిన డిఏ బకాయిలు చెల్లించాలని ఏపీ వైఎస్ఆర్టీఏ అనంతపురం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్. నాగిరెడ్డి ప్రధాన కార్యదర్శి జి .శ్రీధర్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోవిందరెడ్డి, వెంకటరమణ, గోపాల్, కృష్ణా నాయక్, హెచ్. రామకృష్ణ , విశ్వనాథ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మీనాక్షి దేవి అలంకరణలో అమ్మవారు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ అనంతేశ్వర స్వామి దేవస్థానం లో దసరా నవరాత్రులను పురస్కరించుకొని అనంతేశ్వరి మాత మూల విరాట్ శ్రీ మీనాక్షి దేవి అలంకారంతో అనంతేశ్వరి మాత భక్తులకు అభయమించారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి పసుపు, కుంకుమ, గంధం, అక్షింతలు, పూలతో కూడిన గంగాజలం. భక్తుల స్వహస్తాలతో మంగళ(స్నానం)అభిషేకం చేశారు.

## గజవాహనంపై ఊరేగిన ఇంద్రాణి దేవి...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం లో వెలిసిన శారదా మాత దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు మంగళవారం పార్వతీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. సాయంత్రం గజ వాహనంపై ఇంద్రాణి దేవిగా పురవీధుల్లో అమ్మవారు ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

## ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా శ్రేణులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఉరవకొండ ఎంపీడీవో బి.వి రవి ప్రసాద్ కు తెదేపా శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని కోనాపురం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు సోంపల్లి రామాంజనేయులు, పి.నరేష్, బోయ రామాంజనేయులు, ఈడిగ జగదీష్, బి.నరేష్, ఎం.రామాంజనేయులు మంగళవారం ఎంపీడీవో రవి ప్రసాద్ ను కలిసి ఆయనను శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు.

## 30 లోపు స్కాలర్‌షిప్‌ల రెన్యువల్, కొత్త రిజిస్ట్రేషన్లు నమోదు పూర్తి చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం కింద 2024-25 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థుల ధరఖాస్తులను రెన్యువల్,ఫ్రెష్ రిజిస్ట్రేషన్ సేవలను ఈనెల 30 లోపు పూర్తి చేయాలని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి కుష్బుకొఠారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్ కొత్త,రెన్యువల్ ధరఖాస్తుల రిజిస్ట్రేషన్ హెచ్‌టీటీపీఎస్://జ్ఞానభూమివి 2.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్ పోర్టల్ కళాశాల ప్రిన్సిపల్ లాగిన్‌లో పొందుపరచడం జరిగిం దని, విద్యార్థులు మీ కళాశాలలోని స్కాలర్ షిప్ విభాగంలో విధులు నిర్వహించే సిబ్బందితో రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయించుకోవాలని ఆమె తెలిపారు.

## టీమిండియా క్రికెట్ కీపర్ శ్రీకర్ భరత్‌ను కలిసిన జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్..

### - 11వ తేదీ నుంచి జరగనున్న రంజి బ్యాచ్లకు ఆల్ ది బెస్ట్ చెప్పిన వరుణ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 26వ తేదీ నుండి అక్టోబర్ 7వ తేదీ వరకు అనంత క్రీడా గ్రామం వేదికగా ఆంధ్ర రంజి జట్టు శిక్షణ పొందుతోంది. శిక్షణ చివరి రోజు అయిన మంగళవారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఆంధ్ర జట్టు క్రీడాకారుడు, భారత జట్టుకు ప్రాతినిత్యం ఊహించిన వికెట్ కీపర్, బ్యాట్స్మెన్ శ్రీకర్ భరత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 11వ తేదీ నుంచి నాగపూర్ లో విదర్భ జట్టుతో ఆంధ్ర జట్టు పోటీ పడనుంది. ఈ మ్యాచ్లో మంచి ప్రతిభ కనబరచాలని అభిలాషిస్తూ వరుణ్ యువ క్రికెటర్ భరత్ శ్రీకర్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇద్దరి మధ్య కాసేపు ఆసక్తికర మాట మంతి సాగింది. శ్రీకర్ తో పాటు ఆంధ్ర రంజి జట్టు సభ్యులందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నట్లు వరుణ్ పేర్కొన్నారు.

## వైభవంగా ఆరవ రోజు దసరా శరన్నవరాత్రులు

### పలు అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శ్రీ వాసవి మాత మిగిలాంబికా దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే శ్రీ కొల్లాపూర్ మహాలక్ష్మి దేవాలయంలో శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ముదిరెడ్డిపల్లి పాతూరులో వెలసిన అమ్మవారు అన్నపూర్ణేశ్వరి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. మోడల్ కాలనీలో జలకంఠశ్వర దేవాలయంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి, శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలు ఆలయాల కమిటీ వారు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో పలు ఆలయాల కమిటీ వారు, భక్తాదులు పాల్గొన్నారు.

## ఒత్తిపత్తి అలంకరణలో అమ్మవారు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అశోక్ నగర్ సత్యనారాయణ స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు ఒత్తిపత్తి అలంకరణ లో భక్తులకు సాక్షాత్కరించారు. ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ఫణి రాజ్, కిషోర్, జగన్నాథం బద్రి, తిరువీధుల జగదీష్ లు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.



## మహాలక్ష్మి రూపంలో సత్య చౌడేశ్వరి దేవి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం నరసనాయని కుంట లో వెలసిన సత్య చౌడేశ్వరి దేవి మహాలక్ష్మి రూపంలో సాక్షాత్కరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా కొల్హాపూర్ అమ్మవారు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హెచ్ ఎల్ సి కాలనీ అకుల్ కోట్ మహారాజ ఆశ్రమంలో వెలిసిన శ్రీ కొల్హాపూర్ అమ్మవారు లక్ష్మీదేవి అలంకరణలో భక్తుల కు దర్శన భాగ్యం కల్పించారు. లలిత, శ్రీనివాస్, కొమద, దేశాయి వెంకటప్రసాద్ సౌజ న్యంతో అమ్మవారిని నయన మనోహరంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు మహా మంగళ హారతి అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.



అనంతపురం కొత్తూరు అమ్మవారి శాలలో వాసవి మాత కంచి కామాక్షి, వాసవి దేవి సంతోషిమాత అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు యువకులు మృతి

తలుపుల, మేజర్ న్యూస్ : ఉపాధి కూలి కోసం వచ్చి రోడ్డు ప్రమా దంలో ఇద్దరు మృతి చెందిన ఘటన తలుపుల మండలం నూతన కాలువ పంచాయతీ తొగట వారి పల్లి గ్రామ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. కదిరి అప్ గ్రేడ్ సిఐ మోహన్, ఏఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల మేరకు తలుపుల మండలం తొగటి వారిపల్లి నుంచి వెలిచలములకు విద్యుత్ సామాన్లు ట్రాక్టర్ మీదుగా తీసుకెళుతుండగా తొగటవాండ్లపల్లి సమీప మార్గమధ్యం మలుపు వద్ద ఓబుల రెడ్డిపల్లి నుంచి తలుపులకు ఆటో వస్తుండగా మలుపు వద్ద ట్రాక్టర్ ఆటోను తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా పడడంతో జార?ండ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులు ధని యాల్ (29), సునీల్ (26) అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మరో 5 మందికి తీవ్రంగా గాయాలు కావడంతో వారిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.